1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం డిసెంబర్ 01, 2024 www.navatelangana.com

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- కట్టంగూర్

లోక్ అదాలత్‌ల ద్వారా న్యాయవివాదాలను సత్వరమే పరిష్కరించుకోవచ్చునని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రవీందర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 14న అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహించనున్నట్లు తెలిపారు. కోర్టు కేసులతో సమయం, డబ్బు వృథా అవుతుందని, కేసులను రాజీమార్గంలో సత్వరమే పరిష్కరించుకునేందుకు న్యాయవ్యవస్థ లోక్ అదాలత్‌లను నిర్వహిస్తుందన్నారు.14న నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. లోక్ అదాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

మహాసభలకు ముస్తాబవుతున్న మిర్యాలగూడ





నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

డిసెంబర్ 2తేదీ నుండి ప్రారంభం కానున్న సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభలకు మిర్యాలగూడ ముస్తాబవుతోంది. పట్టణంలోని సాగర్ రోడ్డు, నల్లగొండ, ఖమ్మం రోడ్ల ఇరువైపులా ఎర్ర తోరణాలతో అలంకరించారు. సీపీఐ(ఎం) నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మల్లు స్వరాజ్యం, మల్లు,వెంకట్ నరసింహారెడ్డి, ఆది బండి లక్ష్మీనారాయణ, చల్లా సీతారాం రెడ్డి, గట్టి కొప్పుల రాంరెడ్డి ల ఫోటోలతోఫ్లెక్సీలు అంటించారు. మహాసభలను జయప్రదం చేయాలంటూ గోడలపై రాయించారు. మహాసభలు జరిగే బృందావన్ గార్డెన్ ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూల కంటి రంగారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, సందర్శించి ఏర్పాట్లపై ఆరా తీశారు. సభలు జయప్రదం చేయడానికి కార్యకర్తలకు తగిన సూచనలు చేశారు. మహాసభలకు సంబంధించిన పనులలో కార్యకర్తలు నిమగ్నం అవుతున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయానికి రంగులు వేశారు. పార్టీ కార్యాలయంలో నిలువెత్తు తోరణాలను తయారు చేస్తున్నారు.

మహా ప్రదర్శన బహిరంగ సభ

సీపీఐ(ఎం) 21వ జిల్లా సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో మహా ప్రదర్శన చేయనున్నారు. ప్రదర్శనలో సుమారు పదివేల మంది పాల్గొననున్నారు. జిల్లావ్యాప్తంగా మహాసభల సందడి నెలకొంది. ఈ సందర్భంగా క్యాంప్ గ్రౌండ్ నందు బహిరంగ సభ జరుగనున్నది. బహిరంగ సభ ఏర్పాట్లను కార్యకర్తలు చూస్తున్నారు. బహిరంగ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, తమ్మినేని వీరభద్రం పాల్గొననున్నారు. మహాసభలకు జిల్లా నుండి వచ్చే పార్టీ ప్రతినిధుల కు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన అన్నారు. శనివారం పట్టణంలోని పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ చేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతున్నారని, అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందన్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. ఈ. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, న్యూమన్, అనిల్, అఖిల్, బన్ని, బిస్మిల్లా, సూర్య, సైదులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల :ఫుడ్ పాయిజన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 51 మంది విద్యార్థులుమరణించిన ప్రభుత్వం స్పందించకపోవడానికి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా శనివారం చిట్యాల మండలంలో ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బంద్ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ గురుకుల, కేజీబీవీ, హాస్టళ్ళ,ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ద్వారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు మరణించారని అయినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ బందులో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సురేష్ ,మండల నాయకులు గోలి సాయికిరణ్, ఆరూరి ప్రణీత్, అంతటి ఆది ప్రకాష్, ఆరూరి పవన్, దండు పవన్ ,మెరుగు మల్ల శ్రీశాంత్, కోనేటి ప్రసాద్, చంటి ,మారుతి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా మండల కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్‌తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రంగ,శివ,మహేష్, బ్రమ్మం, వినయ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పాఠశాలల శనివారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం , విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిధర్ విష్ణు రాహుల్ సాగర్ దత్తు చంటి వంశీ అజయ్ నాగరాజు కిరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని



డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా బాధ్యులు అంబటి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పిట్టల అనిల్, సతీష్, రమేష్, కత్తుల గోపిచంద్, రాజు, దొడ్డ సాయి పాల్గొన్నారు.

మునుగోడు: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని,ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట



లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలం లోని కొంపల్లి, మునుగోడు, పలివెల, కిష్టాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బంద్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పగిళ్ల సాయి తేజ, డివైఎఫ్ఐ నాయకులు పరస గోని లింగస్వామి, చేకూరి ప్రేమ్ సాగర్, జిల్లపల్లి శివ, ఏఐవైఎఫ్ నాయకులు కట్ట దశరథ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, సాయి కృష్ణ, మనిషా తదితరులు పాల్గొన్నారు .

వేములపల్లి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వం పాఠశాలల బంద్ శనివారం విజయవంతమైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో , ఉన్నత పాఠశాలలో హాస్టల్లో నిర్వహణపై ప్రభుత్వ అనుసరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ బంద్ నిర్వహించారు.వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించకపోవడం వల్ల విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్రమ్ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, ఉపాధ్యక్షులు మాతంగి కార్తీక్, మండల నాయకులు శీలం వినయ్, శీలం ప్రసాద్, మనోహర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు, నియోజకవర్గ నాయకులు హనుమంతు శ్రీకాంత్ సిద్దు జయరాం శ్రీపాదం జగన్ శ్రీరామ్ సంతోష్ గణేష్ సిద్దు ఈశ్వర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ , దామెర సాయి కుమార్,జిల్లా జంగయ్య,చెక్క రమేష్, ఇస్కిల్ల రాకేష్,బూడిద ఉదయ్,ఎరుపుల చరణ్,సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయెుద్దు

- విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్
- నల్లగొండ జిల్లాలో విద్యా కమిషన్ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రా విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ రావు తో కలిసి శనివారం.నల్లగొండ జిల్లాలోనిదేవరకొండ నియోజకవర్గం కొండమల్లపల్లి కస్తుర్భాగాంధీ పాఠశాల,కొండమల్లపల్లి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్, స్కూలు, కాలేజీనాగార్జున సాగర్ నియోజ కవర్గంలోని మోడల్ స్కూలు, హాస్టల్, మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి లోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు .కొండమల్లపల్లి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్, స్కూలు, కాలేజీలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం సాయంత్రం నాంపల్లిలోని కేజీబీవీలో విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. పదార్థాల నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలోని కేజీబీవీ, గుర్రంపూడులోని మోడల్ స్కూల్, నాంపల్లిలోని కేజీబీవీలో విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం,వంట సామగ్రి,కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం,గుడ్లు, కూరగాయలు, పప్పు ఇతర సరుకుల నాణ్యత పరిశీలించారు. కూరగాయలు పాడై పోవడం, బియ్యం బస్తాల నిర్వహణ సరిగా లేకపోవడంతో ఎస్వో, అసిస్టెంట్ కేర్ టెకర్, మెస్ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజే స్తున్నారా?లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు విధులపట్ల, భోజన నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

సంక్రాంతి నాటికి రైతు భరోసా

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

సంక్రాంతి నాటికి ఎకరానికి ?7500 చొప్పున రైతు భరోసా అందజేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ కేతపల్లి మండలాలకు చెందిన 113 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దరఖాస్తు పెట్టుకున్న వారికి కూడా ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బస్సు, ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో 30 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. వారి పాలనా కాలంలో ఒక్క రేషన్ కార్డు, కొత్త పించన్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకుందన్నారు. సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వనున్నట్లు చెప్పారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసిన డీఆర్‌డీఏ పీడీ

నవతెలంగాణ-దామరచర్ల



మండల కేంద్రంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా నడుపుతున్న ఫర్టిలైజర్ షాప్ ను డీఆర్‌డీఏ పీడీ శేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా షాప్ లోని ఎరువులను , రికార్డుల ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ షాప్ ద్వారా మండలంలో ఉన్న రైతు ఉత్పత్తిదారులకు నాణ్యమైన ఎరువులు , పట్టిలేజర్స్ అందించడం జరుగుతుందని చెప్పారు.ఈ షాప్ పై అందరికీ అవగాహన కల్పించి షాప్ ను మరింత విస్తరించాలని అన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ లో ని ఐకెపి సెంటర్ ని పరిశీలించారు. ధాన్యం నాణ్యతను పరిశీలించారు తేమ శాతం 17శాతం రాగానే సన్నధాన్యాలు జాగ్రత్తగా కాంట వేసి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం దిలీప్ కుమార్ సీసి లు శంకర్ ,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన మార్గం



నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

దేశాభివృద్ధికి సామాజిక అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన పరిష్కార మార్గమని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడలోని ప్రకాష్ నగర్ లో గల నీరజ పాఠశాలలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ సమాజంలో ఇప్పటికీ మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని విద్యావేత్తలు శాస్త్రజ్ఞులు స్పందించి దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ముఖ్యంగా హారపదార్థాల విషయంలో అనేక అపోహలు అనుమానాలు ఉన్నాయని వంకాయ తిన్న ఆపిల్ తిన్నా రెండు సమానమేనని ఏ రకమైన కూరగాయలు గాని మనిషికి హాని చేయవని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర నాయకులు జె.కొండల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపల్ సైదులు,డైరెక్టర్ రమేష్,మట్టయ్య సీనియర్ లెక్చరర్ రాపోలు శ్రీధర్,పాఠశాల ఉపాధ్యాయులు నాగు, శ్రీను, వంశీ, శృతి, తేజస్విని, రమణ, షాహీన్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వివక్ష చూపితే కఠిన చర్యలు



నవతెలంగాణ -కేతపల్లి

దళితులు అణగారిన వర్గాల పట్ల వివక్ష చూపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలం లోని చీకటి గూడెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తేవాలని ప్రజలకు చెప్పారు. దేవాలయాలు నిర్వాణ కార్యక్రమాలలో అందరిని సమానంగా చూస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్తార్ ఆర్ఐ చాంద్ పాషా పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



జడ్జిగా ఎంపికైన తేజస్వినికి ఘన సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలువడిన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో పట్టణానికి చెందిన నూతన గంటి ఈశ్వర్ మంగ దంపతుల కుమార్తె తేజస్విని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యింది. శనివారం మండల పరిధిలోని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల బీసీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్వీ కాంప్లెక్స్ మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం నందు తేజస్విని , తల్లిదండ్రులకు స్వీట్లు తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తేజస్విని పట్టుదలతో చదివి చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జిగా ప్రతిభ కనబరిచి జడ్జిగా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ వెల్ఫేరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము, సొల్లేటి భాస్కరాచారి, అబ్దుల్ కలాం, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, బొడ్డుపల్లి శంకర్, జెట్టమోని యాదయ్య, గోపాల చారి, మాజీ ఎంపీటీసీ శివ గౌడ్, శంకర్ గౌడ్, కోట్ల జగదీష్, బూడిద వెంకటయ్య, బొడ్డుపల్లి కలమ్మ, ధనమ్మ, శ్రీను, సైదులు, నూతన గంటి కిరణ్, సురేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన డీఎస్ఓ

నవతెలంగాణ- నకిరేకల్



మండలంలోని నోముల గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్నం భోజనం వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును, నెల్లిబండ గ్రామ శివారులోని రైస్ మిల్లులో ధాన్యాన్ని, బియ్యాన్ని పరిశీలించారు. వారి వెంట డిఎం హరీష్ తహసిల్దార్ ఎస్.కే. జమీరుద్దీన్, డిటిసిఎస్ జ్యోతి ఎంఈఓ మేక నాగయ్య, ఆర్ఐ చిరంజీవి తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -వేములపల్లి



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను జెడ్పీ డిప్యూటీ సీఈవో బి శ్రీనివాసరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గదులను, వండిన ఆహారాలని పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం హాస్టల్ నిర్వహించాలన్నారు. వీరి వెంట ఎండిఓ శారదా దేవి,ఎస్సై డి వెంకటేశ్వర్లు ,తదితరులు ఉన్నారు.

మెరుగైన విద్యనందించడానికి ప్రభుత్వం కృషి

- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి, సాగర్ శాసనసభ్యులు జయ వీర్ రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో రూ.80 లక్షలతో నాట్కో ట్రస్ట్ మౌలిక వసతులు కల్పనలో భాగంగా నిర్మించిన టాయిలెట్స్, ప్రహరీ గోడలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలలో చక్కటి మౌలిక వసతులతో పాటు విలువలు కలిగిన విద్యను ప్రభుత్వం అందించడానికి కృషి చేస్తుందన్నారు. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు .పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటడానికి ఇబ్బందిగా ఉండడంతో తమ సొంత నిధులతో వాక్ వే బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. నాట్కో ఫార్మా ట్రస్ట్ వారు నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నాట్కో ఫార్మా వ్యవస్థాపకులు నన్నపనేని చౌదరి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సీనియర్ జనరల్ మేనేజర్ వీరనారాయణ, బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ,మాధవి లత ,హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్ ,కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదువుకోవాలి



నవతెలంగాణ- చిట్యాల

బాల్యం నుండి విద్యార్థులు ఇష్టపడి చదువు కోవాలని జిల్లా జెడ్పీ సీఈవో ప్రేమ్ కరుణాకర్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన మండలంలోని ఊరు మడ్ల గ్రామంలో ఉన్న హాస్టల్ గదులను తనిఖీ చేశారు. మరియు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నప్పుడు విద్యార్థులు శ్రద్ధగా విని మంచిగా చదువుకొని ఉన్నంత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్టు విజేతలను అభినందించిన ఎంఈఓ

నవతెలంగాణ - చండూరు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చండూరు మండలం నుండి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివ ప్రియ (10వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), ఎం.ఇందు (8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మండల మొదటి స్థానం సాధించి జిల్లాస్థాయి తృతీయ స్థానం సాధించారు. శనివారం ఈ విజేతలను మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు సురేష్, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు



వవతెలంగాణ- కట్టంగూరు

ప్రభుత్వ పాఠశాలలో ,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా పరిశ్రమల అధికారి,మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర రావు సూచించారు. శనివారం మండలంలోని చిన్నపురి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలిక ఆశ్రమ పాఠశాల, దుగినవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆశ్రమ పాఠశాల బాలికలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి వంట చేసేటప్పుడు పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన, రుచికరమైన, ఆహారాన్ని విద్యార్థినిలకు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి అంబటి అంజయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కలెక్టర్‌గా డీ ప్రణవి డీఈవో లక్ష్మీ తేజశ్రీ హెడ్మాస్టర్ గా శ్రీవల్లి ఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ పాత్రల్లో ఒకరోజు అధికారులు గా పాత్రలను బాధ్యతగా తీసుకొని ఆయా పోస్టుల్లో వారు సంతృప్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ఉపాధ్యాయులకు ఆఫీస్ నిర్వహణ పోస్టులకు జరిగిన ఈ దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పోషించిన పాత్రల్లో వారికి జడ్జిల ద్వారా ప్రథమ ద్వితీయ బహుమతులకు అర్హులను నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీదేవి, వల్లూరి శ్రీనివాసరావు, జూకూరి శ్రీనివాస్, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎన్ విజయకుమార్, బీ శ్రీనివాస్, నూర్జహాన్, సైదాబీ, నెల్సన్, ఇందిరా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకర్‌ను దుర్వినియోగం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-మఠంపల్లి

మఠంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్‌ను దుర్వినియోగం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై వీరాంజనేయులు శనివారం తెలిపారు. రూ. 2 లక్షల విలువగల వాటర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.2019 సం.రంలో సాగర్ సిమెంట్ యాజమాన్యం వారు ప్రజాఅవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీకి వాటర్ ట్యాంకర్‌ను అందించగా సదరు ట్యాంకర్‌ను అప్పటి గ్రామసర్పంచ్ మన్యం శ్రీనివాస్‌రెడ్డి, గొలమరి ఆరోగ్యరెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి దేవరం శ్రీకాంత్‌రెడ్డి ముగ్గురు వారి స్వలాభం కోసం గ్రామ పంచాయతీ సభ్యులను మోసం చేసి మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరిలో లీజుకు పెట్టి వచ్చిన డబ్బులు ముగ్గురు పంచుకొని గ్రామ పంచాయతీ ఆస్తిని దుర్వినియోగం చేశారన్నారు.

రాజ్యాంగం పట్ల మోడీ ద్వంద్వ నీతి

- హిందూ దేశంగా మార్చడానికి ఆర్ఎస్ఎస్ కుట్ర
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లు బీజేపీ అంటే భయపడుతున్నాయి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఎర్ర జెండా పోరాటం
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-సూర్యాపేట



అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల ప్రధాని మోడీ ద్వంద్వనీతితో వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆ పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభలు రెండో రోజు శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్(మల్లు స్వరాజ్యం నగర్, ఉప్పల కాంత రెడ్డి) ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, మద్దెల జ్యోతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన జిల్లా మహాసభలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఒకవైపు అంబేద్కర్‌ను పొడుగుతునే ఇంకోవైపు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేయకుండా సిద్ధాంతాలను అమలు చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ చాలా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పన్నాగం పన్నుతుందని ఆరోపించారు.దేశంలో ఎంతో విలువైన సంస్థలను అంబానీ, ఆదానిలకు కట్టబెడుతూ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించాలంటే బయపడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇక కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడంతో పాటు రైతులకు అండగా నిలవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండుగలు జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు అవుతున్న ఇచ్చిన హామీలైన రైతుల రుణమాఫీరైతు భరోసా, వ్యవసాయ కార్మికులకు 12000, కౌలు రైతులకు సహాయం, మహిళలకు 2500, అర్హులైన పేదలకు ఐదు లక్షలకు ఇంటి నిర్మాణం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతాంగానికి అన్ని పంటలకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చిత్తశుద్ధిగా అమలు చేయడంలో విఫలమైందన్నారు. రేవంత్ ప్రభుత్వం మూసీలో పారుతున్న ఫార్మా ఇండస్ట్రీ నుండి వస్తున్న రసాయనిక వ్యర్థ పదార్థాలను రాకుండా చూసిన తర్వాత ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ కోసం పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతనే కూల్చాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల లాభాల కోసం మూసీ ప్రక్షాళన అంటూ రేవంత్ ప్రభుత్వం ముందుకొచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆదాని తో యుద్ధం చేస్తున్నానని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం అదాని వద్ద 100 కోట్లు విరాళం ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఎర్ర జెండా మాత్రమే నికరంగా పోరాడుతుందని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఉన్నారు.



తెలంగాణ సాయిధ పోరాట అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోదాం
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

తెలంగాణ సాయుధ పోరాట వారసుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సూర్యాపేటకు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాలకు నిలయమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. ఈ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజలపై మత చిచ్చు పెడుతూ రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ మతోన్మాద చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో మైనార్టీలకు, దళితులకు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజల సంపదను అంబానీ, ఆదానీలకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. లాభాలనుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతుంటే పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. కేసీఆర్‌ను తలపించేలా రాష్ట్రంలో రేవంత్ పరిపాలన కొనసాగుతుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు.అనంతరం జిల్లాలో ఈ మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నిర్మాణ నివేదికను జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ మహాసభల ప్రారంభానికి సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య ఆవిష్కరించారు.అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో పార్టీలో పనిచేసి మతి చెందిన అమరవీరులకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా సమగ్రాభివద్ధికి ప్రభుత్వం వెంటనే కషి చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తీర్మానం ప్రవేశపెట్టగా ఆ తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి బలపరిచారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.











ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్వినంద్‌లాల్ పవార్ తెలిపారు.శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన డిసిసి,డియల్‌ఆర్సి సమావేశానికి చైర్మెన్‌గా కలెక్టర్ ,లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళిక సంబంధించి ఉన్న 2024 -25 సంవత్సర లక్ష్యం 8994.16 కాగా రెండవ త్రైమాసానికి 5700.39 కోట్లు 63.38శాతం లక్ష్యాలను సాధించారని తెలిపారు. ,వ్యవసాయ రుణాలకు గాను గ్రాఫ్ లోన్స్ 84.65శాతం రేండవ త్రైమాసికంలో లక్ష్యం సాధించినదని. ఈ సంవత్సరానికి గాను 2942.48 కోట్లు లక్ష్యం కాగా రెండవ త్రైమాస్యానికి 2490.73 కోట్లు సాధించడం జరిగిందని దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు గాను 97. 13శాతం సాధించడమైనదని తెలిపారు. సంవత్సర లక్ష్యానికి గాను 1004.8 కోట్లు లక్ష్యం కాగా 976 కోట్లు వ్యవసాయ రంగాలకు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు గాను రెండవ త్రైమాసికములు 62.17 శాతం పూర్తి చేశారని ఈ సంవత్సరం లక్ష్యం 7570.66 కోట్ల గాను 4706.62 కోట్లు ప్రాథమిక రంగాలకు రుణాలు అందజేశారని ఎల్‌డిఎం పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యతరంగాలకు బ్యాంకర్లు అధికరణాలు ఇవ్వాలని జిల్లాలోని కొన్ని బ్యాంకులు తమ లక్ష్యాలను సాధించడంలో సహకరించడం లేదని వారి సహకారాన్ని పూర్తిగా అందించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. డీఆర్‌డీఓ వీవి అప్పారావు మాట్లాడుతూ బ్యాంకర్లు మహిళా సంఘాలకు 3 51 కోట్ల 300 కోట్లు అందించారని పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ 300 మంది లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న గా 2 69 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు డిటిడిఓ శంకర్ మాట్లాడుతూ 54 మంది ఎస్టి లబ్ధిదారులు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న గా 33 మందికి రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. వివిధ కారణాలవల్ల 21 మంది పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఏజీఎం గౌతమి నవార్డు డిడియం సత్యనారాయణ, ఎస్బిఐ ఆర్ఎం ఉపేంద్ర భాస్కర్ ,యూబీఐ డీజీఎం హనుమంత రెడ్డి ,డిఆర్డిఏ పిడి వివి అప్పారావు ,ఏ డిఎస్‌సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,శంకర్, పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ పాల్గొన్నారు.

ఐఏఎల్ రాష్ట్ర మహాసభలకు తరలిన న్యాయవాదులు

నవతెలంగాణ-కోదాడటౌన్

హనుమకొండలో జరుగుతున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఎఎల్) రెండవ రాష్ట్ర మహాసభలకు శనివారం సూర్యాపేట జిల్లా కోదాడ నుండి పెద్దసంఖ్యలో లాయర్లు తరలివెళ్లారు.కోర్టు ప్రాంగణంలో వారి వాహనాలను సీనియర్ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బార్ అసోసియేషన్ సెక్రెటరీ చింతకుంట్ల రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. న్యాయవాదవృత్తిలో ఎదురవుతున్న సవాళ్లు,వాటి పరిష్కారంపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నట్టు ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు తెలిపారు. ఈ సభలకు తరలిన వారిలో కోదాడ అధ్యక్షుడు ఎస్‌కే రహీం, ఉపాధ్యక్షులు కోదూరు వెంకటేశ్వరరావు, తాటి మురళి, జాయింట్ సెక్రెటరీ ఆవుల మల్లికార్జునరావు, సంఘం జిల్లా బాధ్యులు దొడ్డశ్రీధర్, బెల్లంకొండ గోవర్ధన్, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతురావు, డీవీ.లక్ష్మీకాంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, చెన్న బలనర్సయ్య, జూనియర్ న్యాయవాదులు సామ నవీన్, పెద్దబ్బాయి, నాగుల మీరా, నాగులపాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య (గోపి) కోరారు.శనివారం నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో మూడేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు వ్యవసాయక్షేత్రంలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 60 ఏండ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేలసారం పూర్తిగా తగ్గిందని, భవిష్యత్‌లో పంటలు పండే పరిస్థితి ఉండదన్నారు. రోజు రోజుకు రసాయనాలతో పండించిన పంటను ఆహారంగా తీసుకోవడం వలన జబ్బులు సోకుతున్నాయన్నారు.కాబట్టి ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో లేదా ఒక పెద్దమడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.అనంతరం రైతు రామారావు ప్రకృతి వ్యవసాయంలో అనుభవాలు తోటి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు కన్నెబోయిన రామారావు, గ్రామ రైతులు పగడాల భూపాల్‌రెడ్డి, పోలంపల్లి నాగేశ్వరావు, సరసన రంగారెడ్డి, కన్నెబోయిన వెంకన్న, కొత్త వెంకట్‌రెడ్డి, మొలుగూరి వీరయ్య ఉపేందర్ పాల్గొన్నారు.

ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా అవినాశ్

నవతెలంగాణ-గరిడేపల్లి



ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా అవినాశ్‌ను ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ధరణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా కోఆర్డినేటర్ గుత్తా శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల పరిసరాలు,వంటశాల పరిశుభ్రత పై శ్రద్ధ చూపాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

పాఠశాల పరిసరాలు, వంటశాలల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ అన్నారు.మండలంలోని గారకుంటతండా, వెంకటరాంపురం గ్రామాల్లోని ప్రాథమికపాఠశాలలను ఆయన శనివారం సందర్శించారు. పాఠశాలలోని మౌలికవసతులను, మధ్యాహ్న భోజన వంటలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు.పాఠశాలలో అందరూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రారంభం నుండి ఉపాధ్యాయులు చరవాణిలను ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు వీరస్వామి, కవిత, వెంకటేశ్వర్లు, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలన పథకాలపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని కేసారం, కసరబాధ, తాళ్ల ఖమ్మంపహాడ్, గ్రామాలలో ఏడాది పాలన పురస్కరించుకొని ప్రభుత్వ పథకాల అమలుపై శనివారం కళాప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెల రాము,పల్లెల లక్ష్మణ్,కుందమల్ల నాగలక్ష్మి, ఒంటెపాక ప్రియంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీం : ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నదని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆకాలంగా మరణించిన సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు శనివారం స్థానిక యస్పీ కార్యాలయంలో పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును వారికి అందించారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి నాగేశ్వరరావు,ఏ.ఓ మంజు భార్గవి, పోలీసు సమంఘం సెక్రెటరీ వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-మునగాల

విద్యాశాఖలో ఎస్ఎస్ఏలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం డీఈఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా (ఎస్ఎస్ఏ)జేఏసీ జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోధన బోధనేతర సిబ్బందికి రెగ్యులర్ అయ్యే వరకు మినిమం టైంస్కేల్‌ను వర్తింప చే యాలని సూచించారు.లేనిపక్షంలో ధర్నా నిర్వహిస్తామని సమ్మె నోటీసు అందించారు.15రోజుల్లో సీఎం స్పందింకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మునగాలలో విద్యా సంస్థల బంద్

నవతెలంగాణ-మునగాల

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాసిరకం భోజనాన్ని అందించడాన్ని నిరసిస్తూ శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ మాట్లాడుతూ విద్యార్థుల అనారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు.విద్యాసంస్థల్లోని హాస్ట ల్లోని విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చందు, ముస్తఫా, వేణు, సాయి పాల్గొన్నారు.

డ్రగ్స్, షీ టీమ్, సైబర్‌నేరాలపై అవగాహన

నవతెలంగాణ-కోదాడటౌన్

పట్టణంలోని కేఆర్‌ఆర్ కళాశాలలో షీ టీమ్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో ఎస్సై సైదులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు సైబర్‌నేరాలలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో, స్కూల్‌లో,కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావొద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలను ఇతరులకు తెలపవద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయొద్దన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేఆర్‌ఆర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు,కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ యాకూబ్, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య గురులింగం, ఈశ్వరాచారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి శివాలయాల్లో పూజలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శనివారం స్టేట్ ఫైనాన్స్ కమిషన్ జాయింట్ సెక్రెటరీ దాచవరం సోమేశ్వర విశ్వనాథ శర్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కలవరపెడుతున్న ఫెంగల్ తుఫాన్

నవతెలంగాణ-మునగాల



బంగాళా ఖాతంలో ఫెంగల్ తుపాన్ ఏర్పడడంతో రైతులు కలవరపడుతున్నారు. రెండు రోజులుగా అవకాశం మేఘావృతమై వుండడంతో దిగులు చెందుతున్నారు.ఆయకట్టు ప్రాంతాల్లో వరికోతలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. మరికొంత మంది ధాన్యాన్ని కల్లాల్లోనే ఆరబెట్టి వుంచారు.కోనుగోలు కేంద్రాల్లో కూడా ధాన్యం కుప్పలు వున్నాయి.ఈ ఏడాది వరికోత యంత్రాలు సరైన సమయంలో అందుబాటులో లేకపోవడంతో వరి కోతల్లో మరింత ఆలస్యం జరిగింది.గత రెండు రోజులు తుపాన్ హెచ్చరికలు జారీ కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంపై తుపాన్ ప్రభావం అంతగా వుండకపోయినా రైతులు మాత్రం జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరి పంటలు కోతకు వచ్చే సమయంలో అకాలవర్షాలు కురిసి రైతులు ఆగమాగం అవుతున్నారు.నోటికాడికి వచ్చిన పంటలను ఇల్లు చేరే దాకా కష్టాలు తప్పటం లేదు.వర్షాలకు ధాన్యం తడిస్తే అమ్ముకోవ టాని అష్ట కష్టాలు పడాలని రైతు లు పెర్కొంటున్నారు.కాసిన్ని చి నులు రాలిన వ్యాపారస్తులకు ఇక సందు దొరినట్లైతది.ధరలు తగ్గించి దోచుకునే అవకాశం వుంది.వర్షాలకు ధాన్యం రాసులు తడవకుండా రైతులు ప్లాస్టిక్ పట్టాలను తెచ్చి పెట్టుకుంటున్నారు.మరో పది రోజుల పాటు వర్షం కురవకపోతే చేసిన పంటలు చేతికొస్తాయని రైతులు తెలుపుతున్నారు.



రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరగని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తుంగతుర్తి సొసైటీ కింద 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 30 లక్షలకు పైగా రుణమాఫీ జరిగిందని, కొత్తగా రైతులకు రూ. కోటీ 80 లక్షల రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

కట్ట సత్యనారాయణ రెడ్డి మృతి సీపీఐ(ఎం) కు తీరని లోటు

నవతెలంగాణ-నూతనకల్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ,శాఖ మాజీ కార్యదర్శి కట్ట సత్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు .శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో సంతాప సభలో ఆయన మాట్లాడుతూ అతను విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసి ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ , సీపీఐ(ఎం) నాయకుని గా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. అనంతరం సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలని వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అల్లిపురం సంజీవరెడ్డి సామ వెంకట్ రెడ్డి బాణాల సంధ్య బోనగిరి లింగయ్య నాయకుల తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కందుకూరి సుధాకర్, ముఖ్య సలహాదారులుగా బెల్లి యాదగిరి, మద్దెల మహేష్, గౌరవ అధ్యక్షులుగా నిర్మాల ఎల్లమ్మ, అధ్యక్షులుగా కందుకూరు సుధాకర్, ఉపాధ్యక్షులుగా మద్దురి ఉమేష్, చీమల గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము సోమనర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా గిలకత్తుల సంపత్, కోశాధికారిగా గిలకత్తుల భాగ్యలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా శాగంటి బాబు, కందుకూరి సురేష్, పత్తేపురం సుగుణ, కందుకూరి అరుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
ఆదివారం | డిసెంబర్ 01, 2024 | www.navatelangana.com

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో చౌటుప్పల్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ శనివారం మండల ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.భవన నిర్మాణానికి సంబంధించి పట్టణకేంద్రంలోని పాతఅంగడి ప్రాంతంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. క్లబ్ కోసం అక్కడ 500 గజాల స్థలం



ప్రతిపాదించడం జరిగిందని,వెంటనే స్థలాన్ని కేటాయించాలని ఆర్డీఓను కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సామిడి రాఘవరెడ్డి, దేశగోని శ్రీశైలం, ప్రతినిధులు ముత్యాల హనుమంతురెడ్డి, ఉబ్బు లింగస్వామి, దొడ్డి రాములు, పి.నర్సింహా, తొర్పునూరి మల్లేశ్, సందీప్‌కుమార్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే కార్యక్రమాల ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చు

నవతెలంగాణ-మోత్కూర్

సివిల్ రైట్స్ డే కార్యక్రమాల ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని గాంధీనగర్‌కాలనీలో శనివారం మోత్కూర్ రెవెన్యూ డీటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి దాసరి తిరుమలేష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నాగరాజు, పీహెచ్ డాక్టర్ హేమంత్, ఆర్ఐ సుమన్, కూరెళ్ల కుమార్ వార్డ్ కౌన్సిలర్, వార్డెన్ రాజాలు బాయి, పల్లె భిక్షం, మందుల సురేష్, మెంట నాగేష్, కూరెళ్ల శ్రీరాములు, కూరెళ్ల గంగులు, కూరెళ్ల విష్ణు, మెంట స్వామి, మెంట రాజు, సుంకిశాల అనిల్, మెంట సురేష్, రుద్రపెల్లి గణేష్, కూరెళ్ల అంజయ్య, కూరెళ్ల ఐలయ్య, కూరెళ్ల శేఖర్, నర్సింహా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



రైతు సమన్వయ సమితి మండల చైర్మెన్‌కు మాతృ వియోగం

- నివాళులర్పించిన ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-మోటకొండూరు

రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భూమండ్ల ఐలయ్య తల్లి భూమండ్ల ఎట్టమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది.కాగా శనివారం ఆమె మృతదేహంపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలలేసి నివాళు లర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, బాల్ద సిద్ధులు, భూమండ్ల నరేందర్,ఎలెందర్, బాల్ద రామకృష్ణ, బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఉమేష్ పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ ఉమ్మడి నల్లగొండ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి భూమండ్ల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, నాయ కులు కర్రే వెంకటయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీది రవీందర్, బాల్దలింగం, తోటకూరి బీరయ్య, ఆరె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ సంఘం వర్టూరు గ్రామఅధ్యక్షులుగా రాందాస్‌గౌడ్

నవతెలంగాణ-మోటకొండూరు

గౌడ సంఘం వర్టూరు గ్రామఅధ్యక్షులుగా సుధగాని రాందాస్‌గౌడ్‌ను శనివారం ఏక గ్రీవంగా 7వ సారి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఐతగాని నర్సయ్య పల్లె వెంకన్న, కోశాధికారిగా డైరెక్టర్లుగా పల్లె లక్ష్మి, సుధగాని లక్ష్మీనారాయణ, గడ్డమీది ముత్తయ్య, ఐతగాని వీరయ్య, సత్తయ్య బాలరాజు ఎన్నికయ్యారు.



ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు మునుగోడు నియోజకవర్గకన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదించాల్సి ఉంటుందన్నారు.సుప్రీంకోర్టు జోక్యం సరి కాదన్నారు.మాలలు మనువాదులు అనే దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కారంచెడులో మాదిగలపై మాత్రమే దాడి జరిగినప్పుడు మాల సామాజికవేత్తలంతా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. మాల మాదిగలు ఐక్యంగా ఉండి ప్రస్తుతం ఉన్న 17 శాతం రిజర్వేషన్ 20 శాతానికి పెంచేందుకు అన్నదమ్ముల కలిసి పోరాడాలని పిలుపు నిచ్చారు.ఏబిసిడి వర్గీకరణ అవసరం లేదన్నారు. చదువుకొని ఉద్యోగాలలో ముందుండాలి తప్ప మాలలపై దుష్ప్రచారం చేయడాన్ని ఖండించారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జనకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు మహేశ్వరం స్వామి, స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్, మాజీ అధ్యక్షులు బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, గుండ్లమల్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి వీరలక్ష్మికి ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కోటగిరి నర్సయ్యగౌడ్ సతీమణి కోటగిరి వీరలక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంగారయ్య, వీర, రఘు, నర్సింహులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శ్రీనివాస్
- ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అమర్

నవతెలంగాణ-భువనగిరి



ఆధునిక సాంకేతిక పరిణామాలలో భాగంగా వచ్చిన సెల్ ఫోన్ కొత్త పోకడలకు వెళ్తుందని ఎమ్మెల్సీ కవి దేశపతి శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ దేవరపల్లి అమర్ తెలిపారు. శనివారం స్థానిక అహరినగర్‌లో గల విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో మానవ సంబంధాలు, విద్యార్థులపై సెల్‌ఫోన్ల ప్రభావం, విద్యా విధానం, తల్లిదండ్రుల పాత్ర అనే అంశాల పై ఆ సంస్థల చైర్మెన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్‌పై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హైస్కూల్ కరెస్పాండెంట్ పి.పురేందర్‌రెడ్డి, విజ్ఞాన్ ఐఐటీ పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, విజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



విద్యార్థులు విద్యాబుద్ధులు క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పురపాలక కేంద్రం లోని బీసీ బాలుర వసతి గృహంలో హైదరాబాద్ వనస్థలి పురం వాస్తవ్యుడైన మహమ్మద్ అలీ సుమారు రూ.15 వేల విలువ చేసే 45 దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీసీ హాస్టల్‌కు ఇన్వర్టర్‌ని కూడా ఇస్తానని హామీ ఇచ్చారు వీరితోపాటు డిప్యూటీతహసీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి హాస్టల్ వార్డెన్ కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

రైతు పండుగకు భారీగా తరలిన రైతులు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మహబూబ్ నగర్‌లో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతులకు అందజేసే సంక్షేమ ఫలాల సమాచారాన్ని తెలుసుకోవడానికి వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలనుండి రైతులు బస్సులలో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, బోడపట్ల జాన్‌రెడ్డి, బత్తిని సహదేవ, పులిపల్పుల రాములు, రసూల్, కొత్త వెంకటేష్, గూడూరు యాదిరెడ్డి పాల్గొన్నారు.



కులగణన సమాచారంలో తప్పులు దొర్లకుండా చూడాలి

- డేటా ఎంట్రీని పరిశీలించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సేకరించిన కులగనన సమాచారంలో తప్పులు దొర్లకొండ ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు మండల కేంద్రంలో శనివారం ఎన్యుమారేటర్లు సేకరించిన డాటా ఎంట్రీ పనులను కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పరిశీలించారు. ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక కు గణన డేటా ఎంట్రీ ప్రక్రియ విధానాలను వీక్షించారు.గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని పక్కాగా ఆన్‌లైన్ చేయాలన్నారు.ఎలాంటి తప్పులు దొర్లకొండ,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్ చేయాలన్నారు.డేటా ఎంట్రీ అనేది సరిగ్గా చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా కొలనుపాక చౌరస్తాలో చాయ్ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అటు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులోని



ప్రయాణికులతో మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?

- ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు?
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.చింతల శివ, లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్లు, విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.చింతల శివ, లావుడియా రాజు విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్



భువనగిరిలో..



రామన్నపేటలో..

చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల హత్యలు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయన్నారు.ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్‌ఫాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్నా అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎవరికి కూడా సోయలేకుండా కేవలం వారి సొంత ఆర్థికప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయ పడుతున్నారే తప్ప విద్యార్థుల సమస్యలపై స్పందించడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, తద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి కారణమవుతున్నారని విమర్శించారు.ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గురుకులాలకు,హాస్టల్ నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా సహాయకార్యదర్శి ఈర్లరాహుల్,జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్,నాయకులు మహేష్, చింటూ,సతీష్, భానుప్రకాష్, చందు,లోకేష్, కార్తీక్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మండలంలోని మండల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణంగా బంద్‌పాటించాలని కోరుతూ శనివారం ముందస్తుగా ఎంఈఓ గుర్వారావుకు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బర్రె రాజ్‌పెరియార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులు తీగుళ్ళ శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షులు దాసరి ప్రకాష్, మండల నాయకులు మధు,అభి,నందు,శశి, మోసిద్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బత్తిని సందీప్‌కుమార్, వేణు శివకుమార్, సంతోష్, గుండాల నరేష్, తాటిపాముల ఉదయ్‌కుమార్, బాసవాడ ఎలేందర్, బోనగిరి సాయికుమార్, మేకల నరేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఐ ఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను బంద్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధరావత్ జగన్‌నాయక్,మండల నాయకులు వెంకటేష్ ,రాంచరణ్,అన్వేష్, శివ కుమార్, రాజేష్,మణికంఠ,సిద్ధు,అఖిల్,నరేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండలంలోని శారాజీపేట, టంగుటూరు,కొల్లూరు గ్రామంలో మరియు పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల తరగతులను బహిష్కరించారు.ఈ సందర్భంగా



ఆలేరులో..

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ నెల రోజుల నుండి రాష్ట్రం లో గురుకులాల్లో,ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ,ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు,సహాయకార్యదర్శి కందుల నాగరాజు, కాముని ప్రణయ్,చింతకింది మల్లికార్జున్,సభ్యులు కంతిరాజ్‌కుమార్,కే.కర్నాకర్, మధు ,పి ప్రదీప్, జె.సందీప్, పి.కిశోర్, వంశీ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి మంచాల మధు ఆధ్వర్యంలో బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



బొమ్మలరామారంలో..

చేనేత సమస్యలపై అధ్యయన యాత్రను జయప్రదం చేయండి

- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-భువనగిరి

చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే అధ్యయన యాత్రను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు చేనేత కార్మికులను కోరారు.శనివారం స్థానిక సుందరయ్యభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకు, నవంబర్ 22 న మడికొండ టెక్స్‌టైల్ పార్క్ హనుమకొండ నుండి



ప్రారంభించిన అధ్యయన యాత్ర డిసెంబర్ 2న మన జిల్లాలో ఉదయం భువనగిరి నుండి యాదగిరిగుట్ట, రఘునాదపూర్, ఆలేరు, గుండాల, మోత్కూర్, డిసెంబర్ 3 న, పుట్టపాక, సంస్థనారాయణపూర్, డిసెంబర్ 4 న, కొయ్యలగూడెం, చౌటుప్పల్, నేలపట్ల, యెల్లంకి, సిరిపురం, రామన్నపేట, బోగారం, వలిగొండ, డిసెంబర్ 5 న, పోచంపల్లికి చేరుకుంటుందన్నారు.ఈ ప్రాంతాలలోని చేనేత నాయకులు, చేనేత కార్మికులు వారికి స్వాగతం పలుకుతూ తమ సమస్యలను తెలపాలని కోరారు. ఈ యాత్రలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనంశాంతికుమార్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంజి మురళీధర్, సీనియర్ నాయకులు బడుగు శంకరయ్య, ముషం నరహరి, పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, గంజి రామచంద్రం, బోడ ఆంజనేయులు పాల్గొన్నారు.



అక్రమ కేసులు ఎత్తివేయాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామస్తులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లాయిపల్లి గ్రామంలో శుక్రవారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామంలో నెలకొన్న ఇండ్లు కూల్చివేత నేపథ్యంలో గ్రామస్తులపై కూతాడి యాదగిరి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందాల హరీష్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ బందారపు లక్ష్మణ్‌గౌడ్, రంగజ్యోతి విశ్వనాథం, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి అఖిలపక్ష కమిటీ నాయకులు మార్తా సత్యనారాయణ, తోట శ్రీనివాస్, పత్తి బిక్షపతి, కొంతం శంకర్, బీరెడ్డి సందీప్‌రెడ్డి, రంగ భాస్కర్, కట్ట శేఖర్‌రెడ్డి, లింగాల సురేష్, వ్యటచంద్రశేఖర్, గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈనెల 15న చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం కోరారు. మండల కేంద్రంలోని శనివారం బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో దేశెట్టి సత్యనారాయణ ,మేకల మంగ ,యాదయ్య, లక్ష్మి, ప్యారారం వెంకటేష్ ,భాగ్య ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



మాలల సింహా గర్జను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహాగర్జనను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు నీలం వెంకటస్వామి కోరారు.శనివారం ఆయన విలేకర్లతో తుంగకుమార్‌తో కలిసి మాట్లాడారు.తెలంగాణలో మాలల ఉనికిని కాపాడుకోవాలని చెప్పారు.ఈ సభ మాలల ఐక్యతకు నాందికావాలని కోరారు. తెలంగాణలో మాలలు తక్కువ అనే వారికి కనువిప్పు కలగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాల నాయకులు శికిలం శ్రీనివాస్, గుడుకుంట్ల యాకుబ్, మద్దెల యాదగిరి,దాసరి రాంచందర్, బొడ్డు మహేష్, అంజయ్య, భాస్కర్, లక్ష్మణ్, యాదగిరి, వెంకటేష్, శ్రీకాంత్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రైతు పండుగ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయకేంద్రంలో శనివారం రైతుపండుగను సింగల్ విండో చైర్మెన్ గూదె బాలనర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమపథకాలను సదునియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఈఓ ప్రశాంత్, సిబ్బంది కిష్టయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.



భీమనపల్లి రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖాముఖిగా సీఎం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో గల రైతు వేదిక నందు రైతుల పండుగ సందర్భంగా శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ , రైతు భరోసా, రైతు బీమా గురించి రైతులతో ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే.దానయ్య,కాంగ్రెస్ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మర్రినర్సింహారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు మర్రి రాజిరెడ్డి,బీఆర్ఎస్ నేత కందాడి సుధాకర్‌రెడ్డి, బి.పురుషోత్తమ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శైలజ, విస్తరణ అధికారులు కళ్యాణి,శ్వేత, శిరీష, ప్రియాంక,సోనీ,జే.క్రాంతి, రైతులు పాల్గొన్నారు.

జగదీష్ చంద్రబోస్ జయంతి

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగదీష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కె.రఘురాంరెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయకోణంలో ఆలోచించే విధంగా భోధన ఉండాలన్నారు. మొక్కలపై ప్రయోగాలు చేసిన మొదటి భారతీయుడు క్రెస్కోగ్రాఫ్ మొక్కలు కూడా భావాలు వ్యక్తం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె.రాజగోపాల్, భాగ్యశ్రీ, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అందాలు, రాజశేఖర్‌రెడ్డి,సుధారాణి, ఫరూఖ్, గండమల్ల విశ్వరూపం, శ్రవణ్‌కుమార్, రమేష్,శ్రీలత,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్త్‌చెకప్‌లు చేయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు ఎప్పటి కప్పుడు హెల్త్ చెకప్‌లు నిర్వహించాలని డాక్టర్ జయంత్‌కుమార్ అన్నారు. చౌటుప్పల్ మండల లోని చింతలగూడెం, దామెర, ధర్మోజిగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం 88 మంది విద్యార్థులకు దివీస్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శోభారాణి, జి.సునీత, దివిస్ సీఎస్ఆర్ అధికారులు సాయికృష్ణ,వంశీకృష్ణ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



దివీస్‌లో మెగా రక్తదానం శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్‌లో శనివారం దివీస్ మేనేజర్ సత్యచంద్రదివి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.శిబిరాన్ని వైస్ ప్రెసిడెంట్స్ ఎస్.రామకృష్ణ, జి.హేమంత్ కుమార్, పెండ్యాల శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, జి.బాలకిశోర్ సంయుక్తంగా ప్రారంభించారు. శిబిరంలో 360 మంది పరిశ్రమ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ శిబిరంలో హైదరాబాద్‌లోని ఆరోహి, గాంధీ హాస్పిటల్, ఇండియన్ రెడ్‌క్రాస్ మహబూబ్‌నగర్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అదితికిశోర్, డాక్టర్ నితీశ్, డాక్టర్ దశరథ, దివీస్ సీనియర్ మేనేజర్లు చిలుకూరి వీరయ్య, కె.శివప్రసాద్, బి.కిశోర్‌కుమార్‌చౌదరి, ఉద్యోగులు పాల్గొన్నారు.



రూ.1.50 లక్షల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో 16 సంవత్సరాలుగా 104 సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పోలు రమేశ్ జులై నెలలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించాడు. శనివారం రమేశ్ భార్య సునీత, పిల్లల పేరుమీద రూ.1.50 లక్షలను స్థానిక పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్టు చౌటుప్పల్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్.యశోద తెలిపారు. డాక్టర్లు, 104 సిబ్బంది కలిసి ఈ ఆర్థికసాయాన్ని అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, ఆరోగ్య విశ్లేషణ అవగాహన అధికారి వసంత, 104 సిబ్బంది మహేశ్, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముంపు గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవలనే మీకు రూ.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, మిగతా రూ.59 కోట్లు కూడా త్వరలోనే మంజూర వుతాయన్నారు. రూ.59 కోట్లు సాధ్యమైనంత తొందరలో మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్ లో మాట్లాడినట్లు తెలిపారు.బీఎన్ తిమ్మాపురంకు సంబంధించిన పూర్తి సమస్యలపై తక్షణమే తన లెటర్ ప్యాడ్‌పై లేఖను రాసి ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి పంపించి మొత్తం పూర్తి నష్టపరిహారం రూ.220 కోట్లు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.బీఎన్ తిమ్మాపురంకు సంబంధించిన మిగిలి ఉన్న పట్టా, కబ్జా భూముల నష్టపరిహారంతో పాటు అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని మంత్రితో తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎన్ తిమ్మాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులుయాదవ్, దొంకేన హరినాద్, వలబోజు నర్సింహాచారి పాల్గొన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను తీవ్రం చేద్దాం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను తీవ్రతరం చేద్దామని సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్ కుమార్ అన్నారు. మండలం రామోజీ తండా గ్రామంలో ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలను కేంద్రంగా చేసుకొని పత్తి దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. పత్తి కాంటాల దగ్గరపత్తి బాగోలేదని వివిధ కారణాలు చెప్పిదళారులు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగేప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ,ఎస్కే మైబెల్లి, దేగల వెంకటకృష్ణ, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా సామా నర్సిరెడ్డి, పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, బద్రు,వెంకన్న, లింగ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేయించుటకు గాను, టీయు ఎఫ్ఐడిసి నిధులతో జరుగుతున్న పనులు సీసీరోడ్లు, మరియు డ్రైనేజీ పనుల ఆమోదం పొందడం కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు శనివారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధి అనంతారంలో నెలకొన్న నీటి సమస్యలపై చైర్మన్ వివరించగా వెంటనే కలెక్టర్ స్పందించి అధికారులను పంపించి నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో పెట్టేది అన్నమా.?

- ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల విషయంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్,గురుకులాల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది అని ప్రభుత్వ పాఠశాలలో పెట్టేది అన్నమా విషమా అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో అనుమానస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తిని చనిపోవడం వంటి ఘటనలు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా



వివిధ కారణాలతో 886 మంది విద్యార్థులు అస్వస్థకు గురికాగా వారిలో 48 మంది మృతిచెందారన్నారు. వారిలో 13 మంది అనారోగ్యంతో చనిపోయారన్నారు. 23 మంది మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడ్డారని. 8 మంది అనుమానస్పదంగా మృతి చెందగా, నలుగురు కేవలం ఫుడ్ పాయిజన్‌తో మరణించారని తెలిపారు. రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి అని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూడివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, నాగరాజు,నాగయ్య,నాయకులు అభిరామ్, చింటూ, నాని, మధు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం కొందరు ప్రాణాలు కోల్పోవడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమర్రాజు వెంకట్ మాట్లాడారు. ఈ .కార్యక్రమంలో నిఖిల్ జయంత్ రాహుల్ సాయి కృష్ణ భరత్ వివేక్ శివ నాగరాజు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో ఫుడ్ పాయిజన్, వరుస ఘటనలపై ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపులో భాగంగా శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు ఉప్పుల మణికుమార్, నాయకులు సాయి, నిఖిల్, సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

- జిల్లా అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను పర్యవేక్షించాలి
- డేటా ఎంట్రీ వేగంగా జరగాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నేటి నుండి ఈనెల 9 వరకు జరిగే విజయోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారుశనివారం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా అధికారులు నిర్వహించు ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రభుత్వం ప్రకటించినలోగో తెలంగాణ రైసింగ్ వన్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రోటోకాల్ తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా అన్ని మండల కేంద్రాలలో పిల్లలకు "పునరుత్పాదక ఇంధన వనరులు" పై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా విద్యాధికారి అశోక్ ఆదేశించారు. జిల్లా అధికారులు పర్యటనలు చేయునప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరంగా పర్యవేక్షిస్తూ ఉండాలని వాటి యొక్క నివేదికను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా డేటా ఎంట్రీ కార్యక్రమం వేగవంతగా జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిసెంబర్ 3వ తేదీన జిల్లా కలెక్టరేట్లో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రజా ప్రభుత్వం పిలిచిందిలి దీనిపై నృత్య



నాటకం సాయంత్రం 5:00 గంటలకు అంత దుప్పుల నాగరాజు బృందం వారిచే నిర్వహించబడునని అధికారులు తగు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సోషల్ ఎకనామిక్ సర్వే కొన్ని మండలాలలో డోర్ లాక్ వలన పూర్తి కాలేదని స్పెషల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాఖల వారీగా సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించాలని అలాగే సోషల్ మీడియా లలో పోస్ట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు, డీఆర్డిఏ పీడీ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సీపీఓ ఎల్ కిషన్, డీఈవో అశోక్, డీటీడీఓ శంకర్, బి సి అభివృద్ధి అధికారి అనసూయ, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డియమ్హెచ్ఓ కోటాచలం, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ వెంకటయ్య ,మైనార్టీ వెల్ఫేర్ జగదీష్ రెడ్డి ,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందిన కంభంపాటి సత్యనారాయణ

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కంభ ంపాటి వెంకయ్య, నరసమ్మ దంపతుల కుమారుడు కంభంపాటి సత్య నారాయణ చిన్నప్పటినుండే ప్రభుత్వ పాఠశాలలో పట్టుదలతో గణిత శాస్త్రంలో ప్రొఫెసర్ చెన్న కృష్ణా రెడ్డి పర్యవేక్షణలో " న్యూమరికల్ స్టడీ ఆఫ్ టూ పారామీటర్స్ సింగులర్ పెర్టర్బేషన్ బౌండరీ వాల్యూ ప్రాబ్లమ్స్ విత్ లేయర్ బిహేవియర్" అను అంశం మీద పలు అం తర్జాతీయ, జాతీయ జర్నల్స్ ప్రచురితం చేసి ప్రసంగాలతో, పరిశోధనలు జరిపి థీసిస్ ను సమర్పించినందుకు ఉస్మానియ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా పొందారు. మధ్యతరగతి కుటు ంబంలో జన్మించిన సత్యనారాయణ ఉస్మానియ యూనివర్సిటీ లో పీజీ, బీఈడీ పూర్తి చేసి గణిత శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసారు.ఒక వైపు విద్యలో ప్రతిభను కనబరుస్తూ, గణిత శాస్త్రంలో పాఠాలు చెప్తూనే, ఆర్ట్స్ కళాశాలలో పేద విద్యార్థులకి ఉచితంగా కోచింగ్ అందించి మరో వైపు రాష్ట్రంలో నెలకొన్న విద్యా, వైద్య, ప్రజా సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి నాయకునిగా ఉద్యమాలు నిర్వ హి ంచి యూనివర్సిటీలో తనదైన ముద్ర వేసుకున్నారు. పలు విద్యార్థి సంఘాలలో పని చేసి విద్యార్థులు, నిరుద్యోగ సమస్యల మీద అనేక పోరాటాలలో ముందు వరుసలో ఉండి పోరాటాలు నిర్వహించారు. మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి మూడు సార్లు పోటీ చేసి గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బిచ్చగాని వేషధారణ చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య లోనే కాదు రాజకీయాల్లో సైతం యువత ముందుకు రావాలని విద్యావంతులు పాలనలో ప్రభుత్వాలు ఉండాలని అన్నారు. ఈసందర్భంగా మండలంలోని మం డలంలోని ప్రజలు, విద్యావంతులు, పలు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సీపీఐ(ఎం)బహిరంగ సభకు విజయవంతం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించే 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శనివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దఫాలుగా అందించకుండా కాలయాపన చేయడంతో రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ ప్రభుత్వం రబీ సాగు కు పెట్టుబడి సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమని అన్నారు. పంట నమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమశాతం పేరుతోఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు..? వరి, పత్తి పంటను ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జరిపోతుల ధనంజయ, మొగుదాలా వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ను బలపరిచి పోరాటాలకు మద్దతు ఇవ్వండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తులో సీపీఐ(ఎం) నిర్వహించే పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆ సానీకట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శనివారం మండలంలోని చందంపల్లి గ్రామంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఈ నెల 2 న జిల్లా మహాసభల సందర్భంగా మిర్యాలగూడలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం దివాలా తీసిందన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆధాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుందన్నారు. క్రమంగా ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపె డుతుందన్నారు కార్మికులు సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు



ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు చేసిన వాగ్దానాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సీపీఐ(ఎం) నిర్వహించే ఉద్యమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి కార్పొరేషన్ లకు నిధులు కేటాయించాలని, గీత, చేనేత, గొర్రెల మేకల పెంపకదారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మండల కమిటీ సభ్యులు పాలడుగు పరమేష్, గాధ గోని అంజయ్య పొనుగోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మద్దిరాల



ఇది ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మామిండ్ల మడవ గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుండి మంజూరైన రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.1200 కోట్లతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశానని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు వాసంపల్లి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పచ్చిపాల వెంకన్న యాదవ్ వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వల్లపు రమేష్ యాదవ్, చామకూరి శ్రీనివాస్, డి లింగ్యానాయక్ తాహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- న్యూ డైమెన్షన్ పాఠశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం
- సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకుంటూనే ఉజ్వల భవిష్యత్ ఉందని సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూడైమెన్షన్ పాఠశాల ఆవరణలో ఇంటర్‌స్కూల్స్ క్రికెట్‌పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, చిన్నప్పటి నుంచే ఫిట్నెస్‌ను కాపాడుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ క్రీడలపై ఆసక్తి ఉంటే తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అంతకుముందు జాతీయగీతాన్ని ఆలపించి క్రీడాజ్యోతిని వెలిగించారు. క్రీడాకారుల పరిచయం అనంతరం పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో న్యూ డైమెన్షన్ డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇనగాల శ్వేతారెడ్డి, రూపాలి, పీఈటీలు అశోక్, నవ్య, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హైదరాబాద్ ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇన్చార్జి పల్లె పిచ్చయ్య, ఆంజనేయులు, రామకృష్ణలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘము సమావేశంలో వారు మాట్లాడారు. ఇంజనీరింగ్ అధికారులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కొమ్ము స్వామి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా హరికృష్ణ ధరావత్ బాలు నాయక్, సహాయ కార్యదర్శులుగా వెంకట హర్ష, పద్మావతి, కార్యదర్శిగా రెడ్డి మల్ల నగేష్, కార్యవర్గ సభ్యులుగా తిరుమలేష్ చందన మహేష్ స్వరూపులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా అధ్యక్షులు భూక్యా పాండు నాయక్, టీఎన్జీవోస్ నాయకులు మల్సూర్, పిడమర్తి లింగయ్య, రవి కిరణ్, ఉదయ్, స్వప్న, చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువకులను నిర్లక్ష్యం చేసిన కేసీఆర్'

నవతెలంగాణ-సూర్యాపేట

గత 15 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కెసిఆర్ నిర్లక్ష్యం చేశారని ఉద్యోగ క్యాలెండర్ అడిగితే అరెస్టులు చేసి జైలుకు పంపారని కెసిఆర్ నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ ఆరోపించారు. ఈ నెల 3 తెలంగాణ మలిదశ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థి, యువజన సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా హైదరాబాదులో నిర్వహించే తెలంగాణ యూత్ డే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ సదస్సులో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు శాసన మండల సభ్యులు కోదండరాం,రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన సమితి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాకోబు రెడ్డి, విద్యార్థి జన సమితి జిల్లా నాయకులు నక్క సాయికుమార్ గౌడ్,మహేష్, మస్సీర్ ,శ్రీకాంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

2న బహిరంగ సభను జయప్రదం చేయండి

- ప్రజానాట్య మండలి జిల్లా
- కార్యదర్శి కుమ్మరి శంకర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలు డిసెంబర్ 2.3.4 తేదీలలో మిర్యాల గూడలో జరుగుతున్నాయని డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ మహా ప్రదర్శన జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, ఆ పార్టీ మండల కమిటి సభ్యుడు దండు రవి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం పార్టీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి రానున్న కాలంలో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలో చర్చించడానికి వేదిక కానున్నదని అన్నారు. మండలంలో సాగునీరు సమస్యపై , కార్మికుల సమస్యలపై అనేక సమస్యలపై పోరాడి సాధించుకున్న చరిత్ర సీపీఐ(ఎం) పార్టీది అని అన్నారు రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు దండు నాగరాజు, దండు శ్రీను, ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకరయ్య, దండు శంకర్, గంధం లింగయ్య, గంధం కృష్ణ,నరసింహ, యాదయ్య పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) బహిరంగసభను జయప్రదం చేయండి

- రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా
- చౌటుప్పల్ పట్టణంలో ఇంటింటికి సీపీఐ(ఎం)

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 15న సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, ఈ నెల 15న పట్టణకేంద్రంలో నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం పట్టణకేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అనేక ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో 15,16,17వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయాలని ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని ప్రజలు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్ట ణకేంద్రంలో స్థానికంగా అనేక సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి, సమస్యల పరిష్కారం



సాధించిన ఘనత సీపీఐ(ఎం)కు దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమవుతూ వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో సీపీఐ(ఎం) ముందుందన్నారు. జిల్లావ్యాప్తంగా పార్టీ మూడో మహాసభలను జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాస్‌చారి, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, గడ్డం వెంకటేశ్, ఈర్లపల్లి ముత్యాలు, బోడ భాగ్య, గంటిపాక శివ, రాగీరు కృష్ణయ్య బొజ్జ బాలయ్య, బత్తుల దాసు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు


నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, రానున్న రోజుల్లో తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, అమరులు ఎలగందుల లక్ష్మీనారాయణ, చిన్నం సాయిలు, రోడ్ల పుల్లయ్య, బిద్రు నారాయణ, పూసలోజు వీరయ్యలను స్మరించుకుంటూ, పట్టణంలోని కాటమయ్య నగర్‌లో శుక్రవారం రాత్రి కార్నర్ మీటింగ్ శాఖ కార్యదర్శి మొరిగాడి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎక్బాల్ మాట్లాడుతూ 1947 నవంబర్ 29 తేదీ చరిత్రలో నిలిచిపోయిన రోజు అని, తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఈ ప్రాంతంలో ఐదుగురు అమరవీరులు నేలకొరిగిన సంగతిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. 1947 నవంబర్ 29న కొలనుపాక రోడ్డు నుండి రైల్వే గేట్ వరకు వచ్చిన కమ్యూనిస్టుల ర్యాలీని గేటు వేసి అడ్డుకొని రజాకారులు , పోలీసులు కమ్యూనిస్టుల ర్యాలీపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఎలగందుల లక్ష్మీనారాయణ, చిన్నంసాయిలు, బిద్రు నారాయణ, పూసలోజు వీరయ్య, రోడ్ల పుల్లయ్య లు వీరమరణం పొందారని గుర్తు చేశారు.అక్కడ జరిగిన కాల్పుల్లోనే జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసీరెడ్డి నరసింహారెడ్డి సైతం తుపాకి తూటాలకు గాయపడ్డారన్నారు. సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభ సందర్భంగా 15 తేదీన చౌటుప్పల్ పట్టణంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఘనగాని మల్లేశం, మొరిగాడి అంజయ్య, కాసుల నరేష్, మాదాని నవీన్, ఎండి ఖలీల్, ఎండి మతిన్, ఘనగాని కిష్టయ్య, గొడుగు దాసు, ఘనగాని రాజు, చెక్క పరశురాములు, ఎండి అఖిల్, ఐలి వెంకటేష్, ఘనగాని భాగ్యమ్మ, ఐలి అంజమ్మ పాల్గొన్నారు.

దండెం నర్సిరెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలపరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దండెం నర్సిరెడ్డి మృతి ఆ పార్టీకి తీరనిలోటని జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాటూరిబాలరాజు, మండలకార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం దండెం నర్సిరెడ్డి మృతి చెందగా ఆయన మృతదేహంపై వారు సీపీఐ(ఎం) జెండాను కప్పి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలో పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై కందాల రంగారెడ్డి నాయకత్వంలో టేకుల సోమారం,పహిల్వాన్‌పురం, రెడ్ల రేపాక ఏదుళ్ళగూడెం పొద్దుటూరు లాంటి అనేక గ్రామాల్లో పేదలకు భూములు పంచాలని, గీత కార్మికులకు తాడిచెట్లు ఇవ్వాలని, దొరలు భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలు నశించాలని, అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. తన జీవిత చివరి వరకు పార్టీ జెండాను వదలకుండా పనిచేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,వాకిటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రేకల లక్ష్మీనారాయణ చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,టేకుల సోమారం శాఖ కార్యదర్శి చేగూరి నగేష్ నాయకులు రేపాక ముత్యాలు,బందారపు ధనంజయ, పలుసం లింగం, ఉండాల పాపయ్య, కొమ్ము స్వామి ఏటెల్లి నరసింహ, వనగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి



మండలంలోని బండపాలెం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ వంగూరి ఇద్దయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులకు తల్లిపాలతో పాటు,అనుబంధ ఆహారం పై తల్లులకు అవగాహన కల్పించారు.చిన్నారులకు ఆహారం పెట్టేటప్పుడు చేతులు , ప్లేట్ శుభ్రంగా కడగాలని అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద,అంగన్వాడీ టీచర్లు రమాదేవి,విమలాదేవి,లక్ష్మి,అంగన్వాడి ఆయా ముత్తమ్మ,తల్లులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత లయన్ రేపూరి రమణారెడ్డి డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ ఆధ్వర్యంల మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం రోడ్డులో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వలస జాతుల 20 కుటుంబాలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ డాక్టర్ రమేష్,మాజీ అధ్యక్షులు జలగం రామచంద్రన్ గౌడ్, పద్మా రెడ్డి, కృష్ణమాచారి,అయిత శ్రీనివాస్,లక్ష్మణ్, గిరి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో ఎస్ సి కాలనీలో. శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అంటరానితనం, బాల్య వివాహాలు,కుల వివక్ష, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం మొదలగు అంశాల మీద వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎల్ వెంకటేశ్వర్ రావ్, ఎంపీడీవో కార్యాలయం పర్యవేక్షకులు శ్రీలత ఆర్ఐ తరుణ్, పంచాయతీ సెక్రెటరీ. సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పోలీస్ స్టేషన్కు బాధితులు వచ్చి ఇచ్చినటువంటి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించి తనిఖీ చేసి పోలీసుల పనితీరు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి స్థితిగతులను వివరాలను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు గాని, చోరీలుగాని జరగకుండా మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా ప్రతిరోజూ రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ పోలింగ్ ద్వారా గ్రామాల్లో సీసీటీవీ ప్రాముఖ్యత సైబర్ క్రైమ్ గురించి డయల్ 100 నెంబర్ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. వీరి వెంట సీఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ రామ్మూర్తి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వ్యవసాయం దండుగ కాదు. పండుగని రుజువు చేస్తూ రైతులకు చేయూత

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వ్యవసాయం దండగ కాదు, పండగానే, రీతిలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేయూతను అందిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం రైతు పండుగ వేడుకల్లో భాగంగా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి కొలనుపాక చౌరస్తా నుండి ట్రాక్టర్ లో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా రైతు వేదికలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి



రైతులకు వివరించారు. రైతుల అభిప్రాయలు సేకరించారు.అనంతరం మహబూబ్ నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడిన అంశాలను వీక్షించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపీట వేశారన్నారు.రాష్ట్రంలో ఈ ఖరీఫ్ లో 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయ్యిందన్నారు. 2 లక్షల రుణమాఫీ 18వేల కోట్లు తో 24 లక్ష మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. 7625 కోట్లతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. రూ.10444కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని, రూ.1433 కోట్ల రైతు బీమా అందించామన్నారు.రూ.10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు జరిగిందని. యాదాద్రి లో 293.68కోట్లు రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.ఆలేరు నియోజక వర్గంలో రూ.201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. రూ.11,690 మంది రైతులకు 111.65 కోట్లతో రుణమాఫీ చేయ బోతున్నారన్నారు.రూ. 500బోనస్‌తో ఎకరానికి రూ.10 నుండి రూ.12 వేల లాభం చేకూరిందన్నారు. సన్నాల బోనస్ 365 మందికి రూ.86లక్షలు చెల్లించామన్నారు.గత ప్రభుత్వం చెప్పుడు మాటలతో కాలం గడిపిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఏఈవోలు, కాంగ్రెస్ సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల కార్తీక వనభోజనాలు

- బిజీ లైఫ్‌లో ఆటవిడుపు

నవతెలంగాణ-నల్గొండ



క్షణం తీరిక లేకుండా నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో గడిపే జర్నలిస్టులు.. అంతా ఒకచోట చేరి సందడి చేశారు. రెండు మూడు గంటలు తమ పనులన్నీ పక్కకు పెట్టి ఒక్కటిగా జత కట్టారు. మేమంతా ఒక్కటే అంటూ ఐక్యతను చాటారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడిగా గడిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ పార్కులో నల్గొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఒక కుటుంబ సభ్యుల్లా అందరూ ఒక్కచోట చేరి భోజనాలు చేశారు. అంతకు ముందు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట పరిచయ కార్యక్రమం తర్వాత బృందాలుగా ఏర్పడి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టుల కోసం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన నల్గొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యమత్యం పెరుగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల తోడ్పాటు ఉంటే భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం, కుటుంబ సభ్యులతో కలిసి ఆటవిడుపు కోసం, ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు వెల్ల డించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలు పొందిన టీమ్‌లకు ప్రెస్‌క్లబ్ జ్ఞాపికలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులు డి.సత్య నారాయణ,ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు,పుప్పాల మట్టయ్య, సోమచంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కట్ట సుధాకర్, విజయ భాస్కర్, యాదయ్య, మదనాచారి, కార్యదర్శులు జూలకంటి అశోక్‌రెడ్డి, వరకాంతం కిరణ్‌రెడ్డి, ఉయ్యాల లింగయ్య, సంయుక్త కార్యదర్శులు నేతి ఉపేందర్, బజరంగ్‌ప్రసాద్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సయ్యద్, పి.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జె.కృష్ణ, సత్యనారాయణ, కనకయ్య, ప్రేమ్‌కుమార్, అశోక్‌కుమార్, బి.జనార్దన్‌రెడ్డి, జర్నలిస్టులు పుష్పలత,గిరి,నలపరాజు సైదులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

- నామమాత్రంగా కౌన్సిల్ సమావేశం
- బిల్లుల చెల్లింపులు వాటి ద్వారా వచ్చే మీషన్ల కోసమే సమావేశం
- ప్రతిపక్ష కౌన్సిలర్లు

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 1వ తేది నుంచి 9వ తేది వరకు భువనగిరి మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో 15 ఏజెండా అంశాలతో కౌన్సిల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం విడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించారు. సమావేశ మందిరంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ చేస్తున్న క్రమంలో కింద ఉన్న కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా 14 అంశాలను ఆమోదం తెలపగా ఒక ఏజెండాను వాయిదా వేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన విజయోత్సవాలకు ప్రతి వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రతి రోజు చేసే కార్యక్రమాలను సిబ్బందితో వార్డులలో చేపట్టడం జరుగుతుదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంకు, విగ్రాహాలకు లైట్లుతో అలంకిరిస్తున్నట్లు తెలిపారు. చెల్లింపులు, కమిషన్ల కోసమే సమావేశం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం ప్రజా సమస్యలు కోసం కాకుండా కేవలం బిల్లుల చెల్లింపులు వాటి ద్వారా వచ్చే కమిషన్ల కోసమే ఏర్పాటు చేసినట్లు ఉందని బీఆర్ఎస్ కౌన్సిలర్ ఏవీ కిరణ్‌కుమార్ ఆరోపించారు. ఏజెండాలోని 7వ అంశం స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రభుత్వం జూనియర్ కళాశాల అవరణలో ఏర్పాట్లు కోసం రూ. 3. 18లక్షలు జనరల్ ఫండ్ నుంచి కేటాయింపు నిధుల వేయాలని, కలెక్టరేట్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపాలిటీ ఎందుకు పెట్టుకుటుందని వెంటనే తీర్మాణం వాయిదా వేయాలని బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. దీంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు. మున్సిపాలిటీ రెవెన్యూ సెక్షన్ వసూళ్ల రాజ్యం నడుస్తుందని మున్సిపల్ కమిషనర్, చైర్మెన్ పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటి మరమ్మతులు చేసుకున్న నోటీసులు ఇచ్చి వారి నుంచి ముడుపులు తీసుకుంటున్నట్లు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. బీఆర్ఎస్ పాలక వర్గం ఉన్న సమయంలో గాంధీ పార్కులో గాంధీ విగ్రాహానికి ఏర్పాటుకు రూ. 10 లక్షలు కేటాయింపు చేశామని మరో సారి రూ. 2లక్షలు అదనంగా ఖర్చు చేయ్యడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే విచరణ చేయాలని పట్టుబడ్డారు. ఆమోదం తెలిపిన వివరాలుః మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మురికి కాలువలపై మ్యాన్ హోల్ కవర్లు బిగించుట, పట్టణంలోని ఎల్ఈడీ లైట్ల నిర్వహణ కొరకు డ్రైవర్స్ సెన్సర్ కంట్రోలర్లు, మరియు కేబుల్ వైర్లు కొనుగోలు చేయడం, పట్టణములోని వివిధ ప్రాంతములలో సి.సి. డ్రైన్లు, రోడ్ల నిర్మాణం



చేపట్టుట తీర్మాణం చేశారు. సైనిక్ పురి రిజర్వాయర్ పైడ్లైన్ నిర్వహణ పనులు, మాధవరెడ్డి పార్కును అభివృద్ధి పర్చడం, మున్సిపాలిటీ ఖాళీ స్థలానికి ప్రహరీ నిర్మాణం చేపట్టడం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ కాంప్లెక్స్ భవనము యందు ఎలక్ట్రికల్, ఇతర సివిల్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు కొనుగోలు చేయుట, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి గుర్తింపు కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టారు. తడిచెత్త నుండి వేగవంతంగా ఎరువులు తయారు చేయుటకు వేస్ట్ డీకంపోజర్ కొనుగోలు చేయుట, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారికి లీగల్ చార్జీలు చెల్లించడం కోసం పరిపాలన ఆమోదం తెలిపారు. సమావేశం నిర్వహించే సమయంలో పోటోలు తీయ్యడం కోసం మున్సిపాలిటీ సిబ్బంది రాగా సమావేశ మందిరంలో ఎవరు రావద్దని కౌన్సిలర్లు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాజులరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులకు నాణ్యతతో కూడినటువంటి మంచి భోజనాన్ని వడ్డించాలని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతితో కలిసి కొండమల్లేపల్లి పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి ఆయా పాఠశాల వంట గదిలోని బియ్యాన్ని, కూరగాయలను, వివిధ వంట సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు వంట చేసేటటువంటి సిబ్బంది కూరగాయలను బియ్యాన్ని శుభ్రంగా కడిగిన తర్వాతనే వంట చేసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. పాఠశాలలో ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి ఆర్ నాగేశ్వరరావునాయక్, పాఠశా స్పెషల్ ఆఫీసర్ కత్తుల సరళ, ప్రిన్సిపల్ శౌరి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఎనలేని సేవలందించిన జయరాజ్

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

బానాల జయరాజ్ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు ఎనలేని సేవలు అందించారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం పట్టణకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బానాల జయరాజ్ ఉద్యోగవిరమణ



కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు మార్చి నుండి రిటైర్మెంట్ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే వారి ఖాతాలో జమచేయాలని తెలిపారు.ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే జమచేయాలన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలన్నారు.అన్ని డీఏలు వెంటనే ప్రకటించాలన్నారు. గడిచిన ఐదున్నరేండ్ల కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేశానని తెలిపారు.విద్యా వ్యవస్థ, పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు.రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్, విశ్రాంత ఉపాధ్యాయులు కానుగు వెంకటయ్య, మిర్యాల సత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటిగార్డ్స్ కార్మికుల మూడునెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని అత్యవసర విభాగం ముందు కార్మికులు గంటసేపు తమ విధులను బహిష్కరించారు.నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్లో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు, ఈఎస్ఐ,పీఎఫ్ చెల్లించడంలో సంబంధిత టీవీటీ ఏజెన్సీ యజ మాన్యం విఫలమయ్యారని ఆరోపించారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వకపోగా ఇచ్చే తక్కువ వేతనాలను మూడునెలలుగా పెండింగ్‌లో ఉండడంతో కార్మికుల జీవనం సాగిదెలా అని ప్రశ్నించారు.వేతనాలు లేక నెలవారి ఇంటి అద్దెలు,పొదుపు సంఘాల చెల్లింపులు, పిల్లల ఫీజులు, ఈఎంఐలు కట్టుకోలేక బయట అప్పులు చేస్తూ వచ్చే జీతాలు వడ్డీలకు కూడా సరిపోని దుస్థితి నెలకొన్నదన్నారు.వేతనాలు చెల్లించాలని కోరితే బెదిరింపులకు కాంట్రాక్టర్ పాల్పడుతున్నాడన్నారు.వీటిపై విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయినవెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సుగుణ, సులోచన, లక్ష్మీ, వాణి, భారతమ్మ ఉపేందర్, నర్సింహ, సోమనర్సయ్య, నాగరాణి, బాలరాజు, లలిత, విజయలక్ష్మి, మహేందర్, చంద్రశేఖర్, సురేఖ, ఇస్తారమ్మ రేణుక, లక్ష్మీ పాల్గొన్నారు.

చెరువులకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి నియోజకవర్గంలోని వడపర్తి, తాజ్‌పూర్ అనంతారం హనుమాపురం చెరువులో నీటిని నింపేందుకు తుర్కపల్లి మండలం రుస్తాపురం చెరువుని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని ఆర్డీవోతో మాట్లాడారు. చెరువులు నిండితే వేల ఏకరాలకు నీళ్ల అందుతాయన్నారు.అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే సాయంత్రం బస్వాపురం ప్రధాన కాలువ ద్వారా చెరువులను నింపేందుకు నీటిని వదిలారు. బస్వాపురం ప్రధాన కాలువ ద్వారా ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి, ముస్త్యాలపల్లి, చీమల కొండూరు చెరువులు నిండానున్నాయి. దీంతో ఈ గ్రామ రైతులు, ప్రజలు నీటిని వదలడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెటి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆవేస్ చిస్తి, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జీలుగు సతీష్,పవన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అస్తిత్వ పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-హాలియా



అస్తిత్వ పోరాటాలకు సిద్ధం అవ్వాలని, గిరిజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని ఎల్‌హెచ్‌పీఎస్, టీఆర్‌జీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్, ధీరావత్ రవినాయక్ పిలుపునిచ్చారు. శనివారం శనివారం హాలియా కేంద్రంలో ఆ రెండు సంఘాల సంయుక్త సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనంగా మారిన కొడంగల్ లగచర్ల ఘటనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దౌర్జన్యంగా లంబాడీల భూములు గుంజుకోవడం, దానికి ప్రతి చర్యగా లంబాడీలు ప్రతిఘటనకు పాల్పడడం ద్వారా, లంబాడీలకు భయపడి భూములు గుంజుకోవడం లేదని ఫార్మసిటీ కంపెనీ వెనక్కి తీసుకుంటున్నామని బహిరంగ ప్రకటన చేశారన్నారు. .ఇది లంబాడి ప్రజల విజయమన్నారు. లంబాడీల మీద పెట్టిన అక్రమ కేసులను సైతం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, కేసులతో భయభ్రాంతులకు గురిచేసి మానసికంగా, ఆర్థికంగా నష్టపోయిన లంబాడీలకు ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసిఫాబాద్ జిల్లాలో పులి చేసిన దాడిలో మరణించిన గిరిజన మహిళ లక్ష్మీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టం ప్రకారం 40 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నేతలు రాజు నాయక్,హర్యవత్ భీమ్లా నాయక్, బానోతు రాందాస్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్,రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మెగావత్ భాస్కర్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాంకుడోతు అఖిల్ నాయక్, పాల్తి సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్, కుర్ర రాజు నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్, రామవత్ ప్రసాద్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ బాలు నాయక్ శ్రీనివాస్ నాయక్, శ్రీహరి నాయక్, ఇల్మల్ నాయక్, మెగావత్ ముని నాయక్, ధన్సింగ్ నాయక్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులతో వెట్టి చేయించుకుంటున్నప్రభుత్వం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి



గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి కనీస వేతనం చెల్లించకుండా సకాలంలో వేతనాలు చెల్లించకుండా వెట్టి చేయించు కుంటుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు విమర్శించారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా స్థాయి సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు బండెల భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు సకాలంలో వేతనాలు చెల్లించకుండా వెట్టి చేయించుకుంటున్నదన్నారు.ఏండ్ల తరబడిగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీపీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే కార్మికులకు బకాయిగా ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వయస్సు పెరిగిందన్న పేరుతో కార్మికులను తొలగించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, నాయకులు మందయాదగిరి, మండల శ్రీను, బాలరాజు, సిద్ధంకి యాదగిరి, బాబు, బుజ్జమ్మ, మణెమ్మ, ప్రమీల, లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రతి చెరువుకు, ప్రతి ఎకరాకు సాగునీరందించడమే లక్ష్యం

- గంగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం చొల్లేరు, రామాజీపేట, తాళ్లగూడెం గ్రామాలలో చెరువులకు పసుపు కుంకుమ వేసి, హారతి ఇచ్చి, పువ్వులు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో దాదాపు 110 చెరువులు నింపామని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నింపుతామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో సుమారు రూ.210 కోట్లతో 16 కిలోమీటర్ల మిషన్ భగీరథ పైపు లైన్ పనులకు మొన్ననే శంకుస్థాపన చేసుకున్నామన్నారు.త్వరలోనే పైపుల నిర్మాణపనులు పూర్తి చేస్తామని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్‌తో ఎకరానికి రూ.10వేల నుండి రూ.12 వేల లాభం చేకూరిందన్నారు.సన్నాలబోనస్ 365 మందికి రూ.86 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశామని, రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, సీసా మనోహర్, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీద శ్రీనివాస్‌గౌడ్, రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, చోల్లేరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మల్లిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, పన్సీర్ భరత్, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శంకర్, డీసీసీబీ డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, యాదగిరి, వెంకటేష్, కుండే ఆంజనేయులు, నరేష్, కృష్ణ స్వామి, జంగయ్య, అరె రమేష్, గాజుల రవికుమార్, కొక్కలకొండ క్రాంతి, తోటకూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణం నుండి కొమ్మాయిగూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ఆ రోడ్డుపై ప్రయాణించడమే నరకంగా మారిందని, వెంటనే ఆర్అండ్‌బీ అధికారులు గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్ డిమాండ్ చేశారు.ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం గుంతల వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం డీఈఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా వేసిన నూతన రోడ్డు కూడా ప్రమాదకరంగా మరణతో ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు. అధికారులకు పలుసార్లు విన్నవించుకున్న పట్టించుకునేనాథుడే లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు చొరవ చూపి గుంతల రోడ్లను మరమ్మతులు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,డీవైఎఫ్ఐ మండల నాయకులు గుణగంటి మల్లేశం, ఆకిటి శ్రీనివాస్, జిల్లెల మల్లేశం, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలి

నవతెలంగాణ-చండూరు

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బోడంగిపర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా? గుడ్డు ఎప్పుడు ఇస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

రహదారి భద్రత ప్రజలందరి బాధ్యత : సీఐ రాజశేఖర్



నవతెలంగాణ-నకిరేకల్

రహదారి భద్రత ప్రజలందరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని నకిరేకల్ సిఐ రాజశేఖర్ పేర్కొన్నారు. నకిరేకల్ శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో శనివారం "సేఫ్ ఇండియా" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయంకృతాపరాధం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మైనర్లు డ్రైవింగ్ లపై పోలీస్ శాఖ సీఐ రాజశేఖర్ అధిక దృష్టి సారించారని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడంలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. వీరిని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, ఎజిమ్ సుధాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ కాటంరాజు సి, ఇంచార్జి సుష్మ ప్రైమరీ ఇంచార్జ్ ఉపేందర్, సైదులు, శ్రీదేవి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అరవింద్‌కు రూ.10వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం అరవింద్ గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంటు స్తంభం మీది నుండి జారి కింద పడి కాలు విరగడంతో వైద్య చికిత్స కోసం నల్గొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు . అనంతరంఆసుపత్రి వైద్య ఖర్చుల 10 వేల ఆర్థిక సహాయం ను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు .ఈ కార్యక్రమంలో బండ తిమ్మాపురం మాజీ సర్పంచ్ రెవెల్లి సుధాకర్ తదితరులున్నారు .

అంతర్జాతీయ గిరిజన ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ లో జనవరి 4నుంచి 10 వరకు జరగనున్న అంతర్జాతీయ గిరిజన ఆదివాసీ సెమినార్ సదస్సు ను జయప్రదం చేయాలని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ జయప్రదం పిలుపు నిచ్చారు. శనివారం సాగర్ లో బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృతంలో గిరిజనుల హక్కుల కోసం ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రాహుల్ గాంధీ టీం మెంబెర్ రాహుల్ సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్ నాయక్, ఎస్టి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్,గిరిజన సంఘం నాయకులు మేరావత్ మునినాయక్, సర్దార్ నాయక్, భీలు నాయక్, శ్రీను నాయక్, లాలు నాయక్, హరి నాయక్, హచ్చు నాయక్, నారాయణ నాయక్, చందు నాయక్, బాబు నాయక్, బిక్కు నాయక్, నరేష్ నాయక్, రాములు నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కై పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలోని శుక్రవారం రాత్రి అమరవీరుల స్థూపం వద్ద నవంబర్ 29 అమరవీరులను సంస్మరిస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు వాగులో నుండి కొలనుపాక రోడ్డు నుండి గేటు దగ్గరికి ప్రదర్శన వచ్చినప్పుడు, పోలీసులు ,నిజాం రజాకార్లు రైల్వే గేటు బలవంతంగా మూసివేసి ప్రదర్శనను నిలుపుదల చేశారని చెప్పారు. ఏసీరెడ్డి నర్సింహారెడ్డి, మైదం నర్సయ్య లాంటి ఎందరో మందికి కాల్పుల్లో గాయాలయ్యాయని తెలిపారు.అక్కడి కాల్పుల్లో అశువులు బాసిన అమరవీరులకు గుర్తింపుగానే, వాళ్ళని స్మరించుకోవడం కోసం వారి స్తూపం ఇక్కడే నిర్మించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య ,మండ సభ్యులు మేకల రాజు,రాములు నాయక్, కోల సదా నందం,మడిపల్లి ఆంజనేయులు, ఈదునూరి కిష్టయ్య, నరసింహ, చంద్రయ్య, ఉపేంద్ర, పార్వతమ్మ,సోములు,పోచమ్మ అండాలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బొల్లెద్దు బిక్షం, మేడిపల్లి పిచ్చయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు బచుపల్లి గంగాధరరావు ఇరు కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులు, నాయకులు పెరుమాల నాగయ్య, పూల శ్రీకాంత్, బుల్లెద్దు లక్ష్మయ్య, గాదరి రాఘవులు, బుల్లెద్దు అంజయ్య, నకిరేకంటి అంజయ్య, కొప్పుల వెంకన్న, పెరుమాల హనుమంతు, చింతపల్లి రాజు, కందికంటి శ్రీను తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు అందించాలని వినతి

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ మండల వైద్యాధికారి శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-2024 సంవత్సరాలకు లెప్రసీ సర్వే, పల్స్ పోలియో సంబంధించిన వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మండల అధ్యక్షులు మంగమ్మ కార్యదర్శి భూపతి రేణుక చెరుకు జానకి తదితరులు ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

పెద్ద అడిశర్లపల్లి: మండలంలోని రాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు సూర్య హాస్పిటల్ ఎం.డి, జనరల్ ఫిజీషన్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అధ్వర్యంలో ఉదయం 8గం:30ని ల నుండి మధ్యాహ్నం 12గం:30ని.ల వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీపీ, షుగర్, ఈసీజి మొదలైన పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

సబ్సిడీ ఎరువులు, విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

అసిస్టెంట్ రిజిస్టర్,పీఏసీ చైర్మెన్ కమల



నవతెలంగాణ-గరిడేపల్లి

సబ్సిడీ ఎరువులు విత్తనాలను రైతులు సద్విని చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్టర్ పీఐసీ చైర్మెన్ జె.కమల కోరారు.శనివారం మండల కేంద్రంలో సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుపండుగ కార్యక్రమంపై రైతులకు అవగాహ నాసదస్సు నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు అభివృద్ధే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయన్నారు. రైతులు పూర్తి రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్. రైతు భరోసా, రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీఎస్టీ లేని వ్యవసాయం పంట నష్టపోతే అర్హులైన రైతులకు 30 రోజుల్లో ఖాతాకు బీమా సొమ్ము బదిలీ చేస్తామన్నారు.ఖరీఫ్ నుంచి సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్, సంఘంలో అర్హులైన రైతులకు సకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా అర్హులైన రైతులకు 15 వేల రూపాయలు చెల్లింపు, కౌలు రైతులకు రూ.12000 చెల్లింపు .రైతులకు పంటసాగు కొరకు సంఘాలతో ఎరువులు విత్తనాలు పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి తవిడబోయిన గోపి,పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం, అధి కారులు పట్టించు కోవడంలేదని కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , పిడిఎస్ యు వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్ పిలుపులో భాగంగా. మండలంలోని నార్కట్ పల్లి, ఎల్లారెడ్డిగూడెం,చెరువుగట్టు, తొండలవాయి పలు ప్రభుత్వ పాఠశాలలు బైక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో, గత కొద్ది రోజులుగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలవుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికి 38 సార్లు ఫుడ్ పాయిజన్ అయిందని,48 మంది మృతి చెందారని, 886 మంది అస్వస్థకు గురయ్యారని అన్నారు గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో ఎక్కువమంది పేద, దళిత విద్యార్థులేనని నాసిరకం కూరగాయలతో వంట చేయడం వలన పిల్లలు అస్వస్థకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యాశాఖ మంత్రి నియమించాలని విద్యార్థులకు మిస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దండు నాగరాజు, రేగటే రాజశేఖర్ రెడ్డి, అభిరామ్ విద్యార్థులు పాల్గొన్నారు

వ్యవసాయ కార్మికులకు పెన్షన్ పథకాన్ని వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాస్ రెడ్డి నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ హరీచంద్ర ప్రసాద్ వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో గెలవడం కోసం ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, వ్యవసాయ కార్మికులకు కూడా నెలకు రూ. 1000 ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయిందన్నారు. రాష్ట్రంలో 55శాతం వ్యవసాయ కూలీలు ఉన్నారని, ఏడాది పొడుగునా పనులు దొరక్క అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పిల్లలను చదివించుకోలేక బాల కార్మికులుగా మారుస్తున్నారని, వైద్యం అందక అనేక రకాల జబ్బున బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు వారికి లభించే కూలీ మధ్య వ్యత్యాసం పెరిగి అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు? రూ. 1000 కాకుండా, రూ.2000 భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్యత్తులో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల లింగయ్య, వల్లపు వెంకన్న, నరసన్న, పిడమర్తి మైసన్న, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో వీడియో గ్రాఫర్ లకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

నవతెలంగాణ-కట్టంగూర్

ఫోటో& వీడియోగ్రాఫర్లకు ప్రభుత్వ గుర్తింపుని ఇవ్వాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం తమను గుర్తించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి హామీ లేకుండా బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు ఆధునిక టెక్నాలజీని అందించేందుకు, నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం సహకారాన్ని అందించాలని కోరారు.ఈ సందర్భంగా కట్టంగూరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండలం అధ్యక్షులు వేముల బొబ్బిలి రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుడిసె రమేష్, గౌరవ అధ్యక్షులు యల్మకంటి వెంకన్న గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం రూపేంద్ర కుమార్, జాయింట్ సెక్రెటరీ సామల వెంకటేశ్వర్లు, సభ్యులు సత్యనారాయణ చారి, శ్రీను, దామర్ల శ్రీను, మహేష్ ఉన్నారు

సాంఘిక సంక్షేమ వసతి గృహాల తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ డివిజన్ లోని 11 గురుకుల పాఠశాల, కళాశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసినట్టు డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోనూ మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించారని నివేదిక జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తున్నట్టు తెలిపారు. తాము మిర్యాలగూడ పట్టణం, మండలంలోని గురుకులాల, కేజీబీవీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. దాదాపు అన్ని సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో కనీస సౌకర్యాలు ఉన్నాయని, ఎస్సీ బాలికల హాస్టల్ లో పడుకునేందుకు ఇబ్బంది ఉందని తెలిపారన్నారు. ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ సౌకర్యం లేదని తెలిపారు. వాచ్యతండాలోని హాస్టల్ లో తగు విధంగా నీటి సౌకర్యం లేదని విద్యార్థులు చెప్పారని తెలిపారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వార్డెన్లు లేకుండా విద్యార్థులతో విద్యా బోధన, సౌకర్యాలపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. శాంతి భద్రతలు, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అవసరముంటే 100 కు గాని 108కు సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాసంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరామన్నారు. తనిఖీల్లో మిర్యాలగూడ మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, ఇన్చార్జి ఎంపీడీఓ మాతంగి రమేష్, ఎంఈఓ ఎల్. బాలునాయక్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ కు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-మర్రిగూడ

డిసెంబర్ 11వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ముఖ్యఅతిథిగా రావలసిందిగా మండల పాస్టర్ అండ్ క్రిస్టియన్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు శనివారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, కమిటీ అధ్యక్షుల గ్యార ప్రకాష్, కమిటీ సభ్యులు హన్నానియపాల్ రాజు,అబ్రహం, జోషప్, ఆర్నల్, కృపవరం, డేవిడ్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించేంతవరకు సర్వేలు చేయం

నవతెలంగాణ-వేములపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశాలందరికీ పెండింగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో బిల్లులు చెల్లించే వరకు సర్వేలు చేయమని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘంజిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకులు మారినా ఆశ వర్కర్ల జీవితాలు మారడం లేదని, ఉద్యోగ భద్రత లేదన్నారు. గత సంవత్సరం చేసిన పల్స్ పోలియో బిల్లులు నేటి వరకు చెల్లించ లేదన్నారు. కనీసం ఆశా వర్కర్లకు ఒక జత యూనిఫామ్ చెల్లించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. వెంటనే పెండింగులో ఉన్న బిల్లులు అన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న ఆశా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పుట్టల రాధిక, చెవుల దేవకమ్మ, సుజాత ,లక్ష్మి, జయమ్మ, రజిత, రేణుక, దేవమని, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌జీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా భాస్కర్ నాయక్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మెగావత్ భాస్కర్ నాయక్ ఎన్నుకున్నారు.శనివారం హాలియా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో టీఆర్జీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ సంఘాల సంయుక్త సమావేశంలో టీఆర్జీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దిరావత్ రవి నాయక్ చేతుల మీదగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతానన్నారు .నాకు రాష్ట్రస్థాయిలో పదవి కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాములుకు నివాళులర్పించిన వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మండలంలోని జంకుతండాకు చెందిన సీపీఐ కార్యకర్త ఉప్పల రాములు(70) శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు గ్రామానికి చేరుకోని రాములు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు మేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాములు గత 30 సంవత్సరాలుగా సీపీఐ పార్టీలో చురుకుగా పాల్గొనేవాడని అన్నారు. రాములు మరణం సీపీఐ గ్రామశాఖకు తీరని లోటన్నారు. ఆయన వెంట సీపీఐ మండల సహాయ కార్య దర్శి అంజనపల్లి రామలింగం, దలిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళ సమాఖ్య నాయకురాలు దానర్ల దుర్గమ్మ, లీలమ్మ, రజియా, ఈదమ్మ సురేష్, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



ఉచిత గర్భ కోశ వ్యాదుల చికిత్స శిబిరంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండలం పశు వైద్యాధికారి నులక నాగార్జున్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని చింతపల్లి గోపాల మిత్ర సెంటర్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి మాట్లాడారు. దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కంసాని కొండల్, జానపాటి యల్లయ్య, శిరందాసు రమేష్,గొర్ల లింగయ్య,గోపాలమిత్రలు నాగార్జున,కోటయ్య, జానపాటి అనిల్ పసుపులేటి,ఆంజనేయులు గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

హాలో బీసీ -చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

డిసెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించే హలో బీసీ-చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత కోరారు. శనివారం పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులతో, అధ్యాపకులతో కలిసి పట్టణంలో ర్యాలి నిర్వహించి ఆమె మాట్లాడారు. బీసీ నాయకులు, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, నాయకులు చేగొండి మురళీయాదవ్, చవల వెంకటేశ్వర్లుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి సరుకులు అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పాల్తితండాకు చెందిన వృద్ధురాలు బాణావత్ చమ్మకు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో మంచానికే పరిమితమైంది. అదే గ్రామానికి చెందిన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్ ద్వారా తెలుసుకున్న పౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ , సభ్యుల సహకారంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు కమ్మంపాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు చింతకాయల అంజి, సహ కార్యదర్శి కొండపల్లి సైదులు, కోశాధికారి కడమంచి నగేష్, త్రిపురారం మండలం అధ్యక్షులు ధనావత్ గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై వీరాశేఖర్ అన్నారు.శనివారం పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్‌లో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మిషన్ పరివర్తన్' కార్యక్రమం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి డ్రగ్స్ ఆల్కహాల్ వంటి వాటి పట్ల విద్యార్థులు యువత దూరంగా ఉండాలని సూచించారు. .అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను పగడాల సైదులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్ బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, పాఠశాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, సయ్యద్, శ్యాంసుందర్ రెడ్డి, వి.శ్రీనివాస్, బషీర్, మంజుల, మోక్షరాణి, సరిత, శోభారాణి లక్ష్మీ కళ్యాణి, మంజుల, మల్లీశ్వరి, రాధిక, హామీదా, సింహాద్రి, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు దామరచర్ల నుండి తరలిన రైతులు

నవతెలంగాణ-దామరచర్ల

కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలమూరులో జరిగే రైతు పండగ మహాసభ దామరచర్ల మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దామరచర్ల నుండి శనివారం పెద్ద ఎత్తున రైతులు బస్ లలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం తోపాటు , పండించిన పంటకి బోనస్ రూ 500 ఇవ్వడం జరుపుతుందని చెప్పారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలకు కుర్చీల అందజేత

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలంలోని వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలకు 20 కుర్చీలను శనివారం గ్రామానికి చెందిన నర్రా జనార్దన్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు అరుదైన గౌరవం

నవతెలంగాణ-కోదాడటౌన్



ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదబాద్ వారితో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, కోదాడ వారు సాంకేతిక మార్పిడి ఒప్పందం బిMOU (మెమోరండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్) హైదరాబాదులో గల కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సభలో స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోదాడ వారు సాంకేతిక పరస్పర మార్పిడి ఒప్పందం చేసుకున్నారు.ఈ ఒప్పందంలో ESCI వారు వివిధ టెక్నాలజీస్ మీద కిట్స్ కళాశాల విద్యార్థినిలకు సాంకేతిక ట్రైనింగ్స్, సెమినార్స్, వర్క్‌షాప్స్,లాంగ్ టర్మ్ సర్టిఫికేషన్ కోర్సులు ,ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద పలు రకాల కోర్సులు రానున్న మూడేండ్ల పాటు సాంకేతిక తోడ్పాటు అందించనున్నారు.ఈ ఒప్పందంతో కిట్స్ కళాశాల విద్యార్థినులకు ఎంతో మేలు జరుగుతుందని, వారికి వృత్తిరీత్యా ఇచ్చే ట్రైనింగ్ వలన త్వరగా ఉద్యోగ అవకాశాలు చేకూరుతాయని ఆ కళాశాల చైర్మెన్ డా.నీలా సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సీహెచ్.నాగార్జునరావు, సివిల్ విభాగ అధిపతి, డా.పత్తి జనార్దన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం గుండ్లగూడం గ్రామంలో శనివారం, ఈరసరపు భిక్షపతి అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తక్షణసహాయంగా రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్, మాజీ వార్డ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

మాలమహానాడు జిల్లా అధ్యక్షులు రాసమల్ల సుదర్శన్

నవతెలంగాణ-భువనగిరి

డిసెంబర్ ఒకటిన ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహా గర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాసమల్ల సుదర్శన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.మాలల భావితరాల భవిష్యత్ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలన్నారు. ప్రభు త్వాలు మనల్ని కక్షసాధింపు చేస్తూ కాలరాస్తున్న మన హక్కుల రక్షణ కోసం, మేలుకొలుపు దిశగా, మన ఉనికిని కాపాడుకునే దిశగా మనమంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధానిలో జరిగే సింహా గర్జనకు జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

పౌర హక్కుల దినోత్సవం ను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు పిలుపునిచ్చారు.శనివారం భువనగిరి మండలపరిధిలోని వడాయిగూడెం గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడారు.పౌరహక్కుల దినోత్సవం ప్రతినెలా చివరి రోజున మండలపరిధిలోని ఏదో ఒకగ్రామంలో తప్పనిసరిగా జరిగాల్సిన అవసరం ఉందన్నారు.దళితుల హక్కుల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. భువనగిరి, హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఇంటి అద్దెకు వెళితే కులం గురించి ప్రస్తావించడం జరుగుతుందన్నారు.దళితులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. నేటికీ బాల్య వివాహాలు , బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతోందని, ఇవ్వన్నీ చట్టరిత్యా నేరమన్నారు.వడాయిగూడెం గ్రామంలోని వైకుంఠ ధామం లో కరెంటు కనెక్షన్ ఇప్పించాలని , సర్వే నెంబర్ 518 లోని సుమారు 420 ఎకరాల భూమి కి రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. సర్వే నెంబర్ 518 స్థలం కోర్టు కేసులో ఉందని దానిపై మాట్లాడడం సమంజసం కాదని భువనగిరి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వైకుంఠధామంలోని కరెంట్ సమస్యపై భువనగిరి డివిజనల్ ఇంజనీర్‌తో మాట్లాడి కనెక్షన్ కొరకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్, వడాయిగూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ లావణ్య, భువనగిరి డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ముత్తిరెడ్డిగూడెం వైద్యాధికారి, ఉపాధి హామీ చట్టం బాలస్వామి, మాజీ సర్పంచ్ కోట పెద్దస్వామి, గ్రామ కార్యదర్శి కే.ఆమని పాల్గొన్నారు.

భువనగిరి ఆఫీస్ ముందు దీక్ష

- ప్రభుత్వం రూ.6 వేలు పెన్షన్ హామీని అమలు చేయాలి
- ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్

నవతెలంగాణ-భువనగిరి



వికలాంగుల పెన్షన్ రూ 6వేలు లకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ముందు దీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్‌ను రూ 6వేలకు పెంచుతామన్నారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చినారన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు స్వరూపంగ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, భువనగిరి డివిజన్ కార్యదర్శి గడ్డం యాదగిరి, అధ్యక్షులు కొండాపురం మనోహర్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు కొలనుపాక నాగయ్య భువనగిరి మండల అధ్యక్షులు కేతావత్ మురళి, నాయకులు శ్రీహరి, కొండాపురం యాదగిరి, రేణుక పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ సారథ్యంలోని ప్రజాపాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజావిజయోత్సవాలను కళారూపాల ద్వారా శనివారం ప్రచారం చేశారు. శనివారం మండలకేంద్రంలో సాంస్కృతిక సారథి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజాపాలన కళాయాత్ర చేపట్టారు.జిల్లాలోని 17 మండలాలు 6 మున్సిపాలిటీలలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సుప్రయాణం వంటి పథకాలపై కళాప్రదర్శనలు నిర్వహించారు ఈ కళా ప్రదర్శనలను మహ్మదాబాద్,గుడిమల్కాపూర్, గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీం లీడర్ మా పల్లె శంకర్,రాచకొండ రంగన్న, పాశం రాములు, గుండెల లింగస్వామి, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాటసంధ్య, పరంజ్యోతి,జగజ్ జ్యోతి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

డిసెంబర్ 2 నుండి కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకోవాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని హుజూర్‌నగర్,గరిడేపల్లి, మఠంపల్లి ,మేళ్లచెర్వు,చింతలపాలెం మండలాలపరిధిలోని అన్ని గ్రామాల రైతులు తాత్కాలికంగా చింతలపాలెం మండలంలోని భారతమ్మ కాటన్ మిల్లులోగానీ, తమ గ్రామాలలోని ప్రతి కొనుగోలుకేంద్రాలలోగాని పత్తిని అమ్ముకోవాలని హుజూర్‌నగర్ ఉన్నత శ్రేణి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో కోరారు.చింతలపాలెం మండల పరిధిలోని డాక్టర్ అండ్ ఫ్రెండ్స్ కాటన్‌మిల్లులో పత్తి దిగుమతికి స్థలం లేనందున తాత్కాలికంగా రైతులు తమ పరిధిలోనే కొనుగోలుకేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు.

పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణ త్యాగం చేసిన అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ఉద్యోగాన్ని, ప్రాణాన్ని ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ కొరకు తృణ ప్రాయంగా వదిలినా,మలి దశ తెలంగాణ ఉద్యమం తొలి అమరుడు అయినా పోలీస్ కిష్టయ్య తెలంగాణ ఉద్యమం చరిత్రలో చిరస్మరణీయులని కొనియాడారు.